AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 86 | శనివారం 4, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 12 వెల : రూ.5.00

*"He has made everything beautiful in its time"*
*(Ecclesiastes 3:11)*

# Mathangi's *Engagement Invitation*

*Congratulations*







**Dr. Spoorthi**
BDS

**Prashanth Jonnada**
Msc., UK

*On one of the most Special days of your life. Best of Luck for a happy and prosperous Engagement two people who truly deserve each other...*

## *Happy Engagement Ceremony*

*Elder Son of*
**Jonnada Joseph - Santhosha**
**Jeshwanth**
*C/o. Muchintala, Shamshabad, Ranga Reddy Dist.*

**Date & Timings :**
On Saturday, 04.01.2025 @ 5.00 pm onwards

**Venue :**
**Ananya Eco Resorts**
NH - 65, 2/B, High Court Colony, Beside
Mahavir Vanasthali National Park, Hyderabad.

*With Best Compliments From...*

Bollam Eliezer - Helen Mary
Bade Samuel Kumar - Dr.Ravali Stella

Mathangi Danaiah - Nagamma
Ajay Kumar, Chanti, Anusha

Kandukuri Janaki Ramulu - Sunitha
Puneeth Menon, Purvitha, Bikshamamma

Mathangi Srinivas - Swapna
Vinay Kumar, Vikitha - Krishna

Siripangi Suresh - Chamanthi
Snigdha, Shreyansh

Baluguri Raja Rathnam - Rani
Shragvi, Prashastha

Mondikanthi Kranthi -Padma
Chaitra, Charan Tej

PR Elisha - Kalamma Family

*Reporter's of Akshitha Dialy...*

J. Nageshwar
B. Rama Krishna
Shaik Khasim
Pasha
Chiranjeevi
V. Venkatesh
Reddy Bixam
P. Surender
B. Linga Swamy
Kurma Raju
K. Janaki Ramulu
A. Sambaiah
P. Vidya Sagar
R. Sampath Kumar
Abdul Saleem
M. Ramesh
D. Rambabu
K. Madhu
Jubbur Kumar
P. Ramachandru
A. Prashanth
K. Kumar
S. Venkatesh
Ch. Yobu Raju
G. Srinivasulu
Sd. Abdul Jani Miya
P. Simhadri
S. Madhu
Md. Mansoor
V. Sanjiva Reddy
A. Usha Bhaskar
Yadagiri
Singam Arun
Laxman Rathod
Basavaiah
Mahipal Reddy



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

**SPOORTHI PUBLICATIONS**
Akshitha Group of News Papers

**SPOORTHI EMPOWERING SKILLS**
(Spoorthi Yuvajana Sangham)
Hyderabad, Telangana

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

*Invited By :*
**Mr. Das Mathangi - Mrs. Vijaya Kumari**
**Mr. Srujan Kumar - Mrs. Steffi**
**Cont. 9000 556 444, 9493 556 444**

# రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికలు : బీవీ రాఘవులు

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికల కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు విమర్శించారు. సంగారెడ్డి సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ఒకే దేశం, ఒకే ఎన్నికని బీజేపీ కుట్రలు పన్నుతున్నది. పార్లమెంట్‌లో జమిలి బిల్లు పాస్ కాదని విషయం తెలిసినా హైలెట్ కావడం కోసమే బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో మంత్రులు కస్తూర్బా ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. పంజాబ్‌లో గత 39 రోజులుగా రైతులు ఉద్యమం చేస్తున్నారు. దలేవాల్ అనే రైతు నాయకుడు హాస్పిటల్‌లో నిరాహార దీక్ష చేస్తున్నారు . అయినా కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళనలపై స్పందించకపోవడం దారుణమన్నారు. కస్తూర్బా గాంధీ ఉద్యోగులు గత 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్‌లపై దృష్టి సారించాలి. ఉద్యోగులను చర్చలకి పిలిచి ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు.

# సామాన్యులను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

### అధికారికంగా సాయిత్రిబాయి పూలే జయంతి : మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశంలో మొదటి సారి సావిత్రీ బాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెప్పారు. స్త్రీలకు చదువు అవసరం లేదనే మూఢనమ్మకాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడ్డామని తెలిపారు. మహిళలు ఇంటికే పరిమితం కాదని సావిత్రీ బాయి పూలే నిరూపించారని వెల్లడించారు. చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి సావిత్రీ బాయి పూలే అన్నారు. ఆదివాసీ బిడ్డ రాష్ట్రపతిగా ఉన్నారని తెలిపారు. భార్యాభర్తలు రోజంతా పనిచేసినా.. సాయంత్రం భార్య మాత్రమే ఇంట్లో పని ఎందుకు చేయాలని ప్రశ్నించారు. భార్యాభర్తలు ఇద్దరూ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు లోన్‌బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. 17 రకాల వ్యాపారాలతో మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. నాణ్యత, మంచి రుచితో ఆరోగ్యకరమైన చేపల వంటకాలు తయారుచేయాలని సూచించారు. ఫిష్‌ఫుడ్‌కు మంచి బ్రాండ్ క్రియేట్ కావాలని, 100 శాతం సక్సెస్ రేట్ ఉండాలన్నారు. అమ్మ చేతి వంటకు మారుపేరుగా ఇందిరా మహిళా క్యాంటీన్లు ఉండాలని తెలిపారు. సంచార చేపల విక్రయ వాహనాల్లో వ్యాపారాలు విజయవంతం కావాలన్నారు. మండల కేంద్రం వరకు ఈ వ్యాపారం వెళ్లాలని ఆకాంక్షించారు. అంతకు ముందు సావిత్రీబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా నిర్వహిస్తున్నందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి సీతక్క ట్వీట్ చేశారు. ఇది మహిళలందరికి గర్వకారణమని చెప్పారు. సావిత్రీబాయిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలందరినీ సాధికారత దిశగా నడిపించేందుకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# 6న చర్లపల్లి టర్మినల్ ప్రారంభోత్సవం

### వర్చువల్‌గా ప్రారంభించినున్న ప్రధాని మోడీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆధునికీకరించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. రూ.430 కోట్ల వ్యయంతో నిర్మించిన దీన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 6వ తేదీన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తారు. దీంతో సికింద్రాబాద్‌పై భారం తగ్గనుంది. రైళ్లను ఇక చర్లపల్లి వరకు కొనసాగిస్తారు. గత ఏడాది డిసెంబరు 28న ఈ టెర్మినల్‌ను కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌ల చేతులమీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరిగాయి. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో ఆ కార్యక్రమం వాయిదా పడింది. కశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు చేపట్టిన ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా ప్రాజెక్టులో కీలక పనులు గత నెలలో పూర్తయ్యాయి. దీంతో దేశంలో మిగతా ప్రాంతాల నుంచి కశ్మీర్ లోయకు రైళ్లు నడిపేందుకు మార్గం సుగమమైంది. ఈ అనుసంధాన ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని మోదీతో ఈ నెల 6వ తేదీన ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంగా చర్లపల్లి టెర్మినల్‌ను కూడా ప్రారంభించాలని ప్రధానిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌లు కొద్దిరోజుల క్రితం కలిసి కోరగా అందుకు ఆయన అంగీకరించారు. చర్లపల్లిలో జరిగే ప్రారంభోత్సవంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కశ్మీర్‌లో జరిగే కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాల్గొంటారు. కశ్మీర్‌కు ఓ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు, రెండు మెయిల్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభించే అవకాశం ఉంది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రైలును ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఈ రైలు కాజీపేట స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. ఈ రైలును ప్రవేశపెట్టడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది.

# రైతుబంధును బొందపెట్టిన కాంగ్రెస్

### రైతులు యాచించాలని రేవంత్‌రెడ్డి కుట్ర : కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులు యాచించాలని రేవంత్ రెడ్డి అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరికరించాలని, ఎవరూ ఆలోచించని విధంగా విప్లవాత్మకమైన పథకానికి రూపకల్పన చేశారు. రైతుల మీద ప్రేమ ఉండే నాయకుడు కాబట్టి.. కేసీఆర్ రైతుకు పెట్టుబడి ఇవ్వాలని ఆలోచన చేశారు. దాన్ని అమలు చేశారు. ఒకసారి కాదు.. వరుసగా 11 సీజన్లకు దరఖాస్తు, దండం పెట్టే అక్కర్లేకుండా.. నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేశారు. రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్. 12వ సీజన్ వేసేందుకు పైసలు జమ చేశాం. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఉత్తరం రాసి ఆపారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది దాటిపోయినా రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు. 12వ సీజన్ కింద రూ. 7500 కోట్లు మేమే వేసేటోళ్లం. మేం దాచిపెట్టిన రూ. 7500 కోట్లను వాళు రైతుల ఖాతాల్లో వేశారు. కొత్తగా ఇవ్వకపోగా.. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట బిల్డప్ ఇచ్చారు. రైతులను రాజులను చేస్తాం అని రాహుల్ గాంధీ చేత ఉపన్యాసాలు ఇప్పించారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, బోనస్ రూ. 500, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. ఇది రైతు డిక్లరేషన్ వాగ్దానాలు అని కేటీఆర్ గుర్తు చేశారు.

# రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా–ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు.

# ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

### రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాల ప్రారంభం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నేడు రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాలను కానుకగా అందించనున్నారు. ప్రధాని మోదీ శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేసారు. 'అందరికీ హౌసింగ్' ప్రతిజ్ఞలో భాగంగా, ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్–సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద మురికివాడల కోసం నిర్మించిన కొత్త ఎ÷–లాట్‌లను ప్రధాని మోదీ శుక్రవారం సందర్శించారు. ఢిల్లీలో ర్యాలీకి ముందు ప్రధాని మోడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన జీవితాన్ని అందించాలనే మా అచంచలమైన నిబద్ధత ఈ రోజు ప్రారంభించబడుతున్న ప్రాజెక్టులలో ప్రతిబింబిస్తుందని రాసుకొచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లో మురికివాడల కోసం కొత్తగా నిర్మించిన 1,675 ఫ్లాట్‌లను ప్రధాని మోడీ ప్రారంభించి, అర్హులైన లబ్దిదారులకు స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ల తాళాలను అందజేసారు. కొత్తగా నిర్మించిన ఎ÷–లాట్‌ల ప్రారంభోత్సవం ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రెండవ విజయవంతమైన ఇన్–సిటు స్లమ్ పునరావాస ప్రాజెక్ట్‌ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం ఢిల్లీలోని మురికివాడల నివాసులకు తగిన సౌకర్యాలతో మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం. ఇక ఎ÷–లాట్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు వెచ్చించగా.. అర్హులైన లబ్దిదారులు మొత్తం సొమ్ములో 7 శాతం లోపే చెల్లించనున్నారు. అలాగే ఢిల్లీ యూనివర్శిటీలో రూ.600 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో మూడు కొత్త ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఇది తూర్పు ఢిల్లీలోని సూరజ్మల్ విహార్ లోని తూర్పు క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్, ద్వారకలోని పశ్చిమ క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్‌ని కలిగి ఉంటుంది. అలాగే నజఫ్‌గఢ్‌లోని రోషన్‌పురాలోని వీర్ సావర్కర్ కళాశాల భవనం కూడా ఉంది. వీటిలో విద్య కోసం అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు.

# అధికార మత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

### పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు

### బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటారు

### కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారని...పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు పెట్టుకుంటున్నారని...బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటిన విషయం మరచి పోయారన,కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా చేశారు. బీసీ డిక్లరేషన్‌కు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోందన్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తొక్కి పెట్టిన వాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయమైతే పార్టీలో చర్చిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగితే మాట్లాడే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. బీసీల శక్తి గుర్తించారు కాబట్టే కవిత బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. కవిత మీటింగ్‌కు జనాల కోసం బ్రతిమాలాడుతున్నారని సెటైరికల్ కామెంట్స్ చేశారు. న్నికల సమయంలో తప్పా బీఆర్ఎస్ బీసీల కోసం ఏమైనా చేసిందా అని నిలదీశారు. ప్రగతి భవన్‌కు జ్యోతి రావ్ పూలే పేరు పెట్టుకున్నామని.. సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా టీచర్ల దినంగా ప్రకటించామని తెలిపారు. కులగణన రిపోర్ట్ పబ్లిక్ డొమైన్‌లో పెడుతామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎవరెంతో వారికి అంత అని రాహుల్ గాంధీ చెప్తున్నారన్నారు.

# మహిళా లోకానికి సాయిత్రిబాయి పూలే స్ఫూర్తి

### కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

### జ్యోతిబా పూలే జయంతి అంటే ఆడబిడ్డల పండుగ : ఎంఎల్‌సీ కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. "సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు, కానీ భారతదేశంలో కులాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తున్నారన్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారని కవిత గుర్తు చేశారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మెక్కాలన్నారు. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదని పేర్కొన్నారు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేదని అన్నారు. 1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారని, పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారన్నారు. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. మండల్ కమిషన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారన్నారు. మండల్ కమిషన్ రిపోర్టును వీపీ సింగ్ అమలు చేస్తే ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టారని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చినం అవుతుందని ఆనాడు రాజీవ్ గాంధీ చెప్పలేదా?. బీసీల కోసం పోరాడే మమ్మల్ని మీకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని" కవిత మండిపడ్డారు.

# ఫార్ములా ఈ కార్ రేసు కేసులో అధికారులకు మళ్లీ పిలుపు

### 8, 9 తేదీల్లో రావాలని ఆదేశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారణ నిమిత్తం అధికారులకు మళ్లీ పిలుపునిచ్చింది. ఈనెల 8, 9 వ తేదీల్లో బీఎల్ఎన్‌రెడ్డి, అరవింద్‌కుమార్‌లకు రావాల్సిందిగా పిలిచింది. అయితే తమకు కొంత సమయం కావాలని, రెండు, మూడు వారాలపాటు సమయం కావాలని అధికారులు కోరారు. దీంతో ఈనెల 8, 9 తేదీల్లో తప్పకుండా హాజరుకావాలని ఈడీ నోటీసులు పంపింది. కాగా ఫార్ములా ఈ కారు రేసు కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి గురువారం ఈడీ విచారణకు హాజరు కాలేదు. తనకు కొంత సమయం కావాలని ఆయన ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులను కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి.. మరోసారి పిలుస్తామని జవాబు ఇచ్చారు. శుక్రవారం విచారణకు హాజరు కావాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ కూడా తాను రాలేనని, మరో తేదీ ఇవ్వాలని కోరారు. దీంతో ఆయనను కూడా మరో రోజు విచారణకు పిలుస్తామని అధికారులు తెలిపారు. ఫార్ములా–ఈ కారు రేసు వ్యవహారంలో ఏసీబీ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్‌లో ఉంది. ఆ తీర్పు వచ్చిన తర్వాత విచారణకు హాజరయ్యే విషయంపై నిర్ణయం తీసుకోవాలని బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేటీఆర్‌ను ఈ నెల 7న హాజరు కావాలని ఈడీ ఇప్పటికే సమన్లు జారీ చేసింది. హైకోర్టు తీర్పు తర్వాతే... కేటీఆర్ విచారణకు హాజరవుతారా లేదా అనే విషయం తేలే అవకాశం ఉంది.

# నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

### కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్నీ : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి–జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు.

# ప్రజావాణికి మొత్తం 359 దరఖాస్తులు రాక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 359 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 103, విద్యుత్ శాఖ కు సంబంధించి 85, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 62, ఇతర శాఖలకు సంబంధించి 109 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు

## తెలంగాణలో పెరిగిన చలితీవ్రత

### ఆదిలాబాద్‌లో 7.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయిందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూలో

www.aakshitha.com

People's voice

# ఆక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 86 | శనివారం 4, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 12, వెల : రూ.5.00






## రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికలు

వివరాలు 2లో.

రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికల కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు విమర్శించారు. సంగారెడ్డి సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.



## సామాన్యులను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

వివరాలు 2లో.

దేశంలో మొదటి సారి సావిత్రీ బాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెప్పారు.



# చదువుల తల్లి సావిత్రి పూలే

- ప్రతి ఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలి
- సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రతి ఒక్కరూ చదువుల తల్లి, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆమె విద్యాభివృద్ధికి కెంతో కృషి చేశారని కొనియాడారు. ఆ రోజుల్లోనే మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. శుక్రవారం ఆమె జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సావిత్రీ బాయి ఫూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక అసమానతలు, లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మతలపై సావిత్రీబాయి పూలే అనేక పోరాటాలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారుసమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.

# యాక్షన్ ప్లాన్ లక్ష్యం... 2050

- రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్
- ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు
- జలమండలి బోర్డు సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం

4లో






రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలని దిశానిర్దేశించారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు.



# ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాల ప్రారంభం

వార్త 2లో





వార్త 2లో

# రైతుబంధును బొంద పెట్టిన కాంగ్రెస్

రైతులు యాచించాలని రేవంత్‌రెడ్డి కుట్ర : కేటీఆర్

# బన్నీకి బెయిల్

సంధ్యా థియేటర్ ఘటనలో రెగ్యులర్ బెయిల్ మంజూరు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సినీనటుడు అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియగా.. నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. రూ.50వేలు, రెండు పూచీకత్తులను సమర్పించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది. 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.




2

# రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ కార్ రేసు కేసులో అధికారులకు మళ్లీ పిలుపు

8, 9 తేదీల్లో రావాలని ఆదేశం

2లో

## అధికార మత్తు దిగడంతో ప్రజలు

# గుర్తుకొస్తున్నారు



2

- పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు
- బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటారు
- కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా



# మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి

- కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి
- జ్యోతిబా పూలే జయంతి అంటే ఆడబిడ్డల పండుగ : ఎంఎల్‌సీ కవిత

2

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

# అమెరికన్ సామ్రాజ్యవాద విష వారసత్వం

# అంతులేని వియత్నాం యుద్ధం

వియత్నాం యుద్ధం 1955 నుండి 1975 వరకు ఇరవయ్యేళ్ల పాటు కొనసాగింది. చరిత్రలో ఇంతటి విపత్కర అధ్యాయం పట్ల పశ్చాత్తాపం గాని, చేసిన దుర్మార్గం ఒప్పుకోలు ప్రకటనగానీ మనకు కానరాదు. ఈ యుద్ధం మానవ సమాజం మీదా, పర్యావరణం మీదా లోతైన గాయం మిగిల్చింది. ఇది మిగిలిన యుద్ధాల వంటి యుద్ధం కాదు. ఒక దేశం మీదో ఆ దేశ ప్రజానీకం మీదో, వాళ్లదైన చిన్న ప్రపంచం మీదో సామ్రాజ్యవాద శక్తులు నిరంతరాయంగా, నిర్దయగా చేసిన అమానవీయ, అమానుష యుద్ధం. ఈ యుద్ధం మాటున చేసిన విధ్వంసం, ప్రజానీకానికి మిగిల్చిన బాధ, వేదన కొన్ని దశాబ్దాలుగా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. ఈ యుద్ధానికి ఉన్న చారిత్రక మూలాలు, ఈ యుద్ధం మూలంగా జరిగిన పర్యావరణ విధ్వంసం వియత్నాం ప్రజానీకాన్ని ప్రపంచ ప్రజానీకాన్ని పీడకలలా వెంటాడుతూనే ఉన్నాయి.



### సామ్రాజ్యవాదం, ప్రచ్ఛన్న యుద్ధం దూకుడు

వలస పాలనను వ్యతిరేకిస్తూ వియత్నమిన్ శక్తుల పోరాటాన్ని అణిచివేయాలని ప్రయత్నిస్తున్న ఫ్రాన్స్‌కు అమెరికా బలమైన తోడుగా నిలిచింది. అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హెూవర్ 1954లో వియత్నాంలో నెలకొన్న పరిస్థితులు, దక్షిణాసియాకు మధ్య ఉన్న బాదరాయణ సంబంధం గురించి వివరిస్తూ ఒక దేశంలో (వియత్నాం) కమ్యూనిజం విజయం సాధిస్తే చుట్టుపక్కల దేశాలన్నీ అదే మార్గం పడతాయన్న ఆందోళన వ్యక్తం చేశాడు. అమెరికా అండదండగా నిలబడిన ఫ్రాన్స్‌ను హెూచిమిన్ నాయకత్వాన వియత్నమిన్ శక్తులు 1954లో డియన్ బియన్ ఫు దగ్గర పరాజయం పాల్జేశాయి. వియత్నాం నుండి ఫ్రాన్స్ సైన్యం వైదొలగింది. వియత్నాం స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నది. అయితే ఈ స్వాతంత్ర్యం అట్టే కాలం నిలవలేదు. దోపిడీ శక్తులు జెనీవా ఒప్పందం పేరిట వియత్నాం దేశాన్ని కమ్యూనిస్టు పార్టీ జయించుకున్న ఉత్తర వియత్నాం, కమ్యూనిస్టు వ్యతిరేక దక్షిణ వియత్నాంగా రెండుగా విభజించాయి .అమెరికా సామ్రాజ్యవాద దాహంతో వియత్నాం అంతర్గత వ్యవహారాలలో తలదూర్చింది. ఉత్తర వియత్నాంలో ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వం దక్షిణాసియా ఖండంలో పశ్చిమ దేశాల ఆధిపత్యానికి సవాలుగా నిలుస్తుందని అమెరికా భావించింది. 1964లో టోన్‌కిన్ జల సంధిలో చోటు చేసుకున్నదని చెబుతున్న నావికాదళ స్వల్ప ఘర్షణను సాకుగా తీసుకుని అమెరికా అధ్యక్షుడు లిండన్ బి జాన్సన్ అమెరికన్ కాంగ్రెస్ అనుమతి లేకుండా ఏకపక్షంగా వియత్నాంపై సైనిక చర్యకు పిలుపునిచ్చాడు. అధునిక యుద్ధ చరిత్రలో అత్యంత పాశవికమైన యుద్ధానికి అలా అంకురార్పణ జరిగింది. 1965 నుండి 1973 వరకు అమెరికా 50 లక్షల మందికి పైగా సైన్యాన్ని వియత్నాం యుద్ధంలో మోహరించింది. అమెరికా వియత్నాంలో అంగుళం భూభాగాన్ని కూడా వదిలి పెట్టకుండా వైమానిక దాడుల ద్వారా బాంబుల వర్షం కురిపించింది. రసాయన యుద్ధానికి పాల్పడింది. అయితే అమెరికాలో ఈ యుద్ధానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చెలరేగాయి. అమెరికా దుర్మార్గ వైఖరికి వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాజం తీసుకు వచ్చిన ఒత్తిడి, దేశీయంగా ఉధృతమైన నిరసనోద్యమాల నేపథ్యంలో అమెరికా వియత్నాం నుండి తన సైన్యాన్ని ఉపసంహరించుకుంటూ 1973లో పారిస్‌లో ఒక శాంతి ఒప్పందం మీద సంతకాలు చేసింది.

### బాంబు దాడుల తీవ్రత – సరికొత్త సాక్ష్యం

అమెరికా వియత్నాం మీద బాంబు దాడులు చేసి విచక్షణా రహిత విధ్వంసానికి పాల్పడింది. కొత్తగా వెలుగు చూసిన రహస్య నివేదికలు ఈ బాంబు దాడుల వెనుక ఉన్న భయంకరమైన చేదు నిజాలను వెల్లడిస్తున్నాయి. వియత్నాం, లావోస్, కంబోడియాల మీద అమెరికా 130 లక్షల టన్నుల బాంబులు కురిపించింది. రెండవ ప్రపంచ యుద్ధంలో కురిపించిన మొత్తం బాంబుల పరిమాణం వియత్నాం మీద అమెరికా కురిపించిన బాంబులతో పోలిస్తే ఏ మూలకీ లెక్కలోకి రావు. క్వ్యాయాంగ్ ట్రై ప్రావిన్స్‌లోను, వియత్నాం, లావోస్, కంబోడియాల ఉమ్మడి సరిహద్దు ట్రై ప్రాంతంలోనూ దాదాపు 50,000 భారీ గోతులు ఉన్నట్లు కనుగొన్నారు. ఇవి కేవలం గోతులే కాదు. వీటి నిండా ఇంకా పేలని మందుగుండు పదార్థాలు నిండి ఉన్నాయని తేల్చి చెప్పారు. వియత్నాం యుద్ధం ముగిసి ఇప్పటికి యాభై ఏళ్లు కావస్తున్నది. ఈ రోజుకీ వియత్నాం గడ్డ మీద 6,00,000 టన్నుల పేలని మందు గుండు నిల్వలున్నాయి. యుద్ధం ముగిసినా ఈ పేలుడు పదార్థాల మూలంగా ఇప్పటి వరకూ లక్ష మంది సాధారణ పౌరులు దుర్మరణం పాలయ్యారని వియత్నాం ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. వీటి మూలంగా ఈ రోజుకీ స్థానికులు భయం భయంగా దినదినగండంగా బతుకులు వెళ్లదీస్తున్నారు.

### రసాయన యుద్ధ విధ్వంసం

మానవ జీవితాలంటే అమెరికా సామ్రాజ్యవాదానికి ఏ మాత్రం లెక్కలేదని వియత్నాంపై అది కురిపించిన బాంబులు తెలియచేస్తుంటే 'ఏజెంట్ ఆరెంజ్' పేరిట అది చేపట్టిన రసాయన యుద్ధం దాని రాక్షసత్వాన్ని వెల్లడిస్తుంది. 1962–1971 మధ్య కాలంలో అమెరికన్ సైన్యం వియత్నాం, తూర్పు లావోస్, కంబోడియాలోని కొన్ని ప్రాంతాలపై 750 లక్షల లీటర్ల విష రసాయనాలు విరజిమ్మింది. 1967–69 మధ్య కాలంలో ఈ విష రసాయనాలను అత్యధిక స్థాయిలో వినియోగిరచింది. సామూహిక విధ్వంసక ఆయుధాలలో రసాయన యుద్ధం అనేది మానవులు సష్టించిన అత్యంత కిరాతక యుద్ధ క్రీడగా నిలుస్తుంది. ఈ రసాయన యుద్ధం ద్వారా వియత్నాంలో పంటలను, అడవులను దుంప నాళనం చేసింది అమెరికా. పర్యావరణ దృష్ట్యా చూస్తే ఇది మానవ ప్రేరేపిత ఉత్పాతం. 30 లక్షల హెక్టార్ల పచ్చని అడవులు బీళ్లుగా మారాయి. జీవ వైవిధ్యం ఘోరంగా దెబ్బతిని పోయింది. పర్యావరణానికి తీరని విపత్తు దాపురించింది. 'ఏజెంట్ ఆరెంజ్' రసాయనాల విష ప్రభావాలతో దాదాపు 30 లక్షల మంది వియత్నమీయులు అనారోగ్యం పాలైతే మరో పది లక్షల మంది అంగ వైకల్యానికి లోనయ్యారని అధికారికంగా లెక్కించారు. యుద్ధానంతరం జన్మించిన తరం పిల్లలకు తాము ఎందుకు జన్యుపరమైన లోపాలతో వికారంగా ఉన్నామో తెలియదు. యుద్ధం పేరిట వియాత్నాంలో అమెరికా సష్టించిన విధ్వంసంతో పోలిస్తే అది చెల్లించిన పరిహారం హాస్యాస్పదంగా అనిపిస్తుంది. యుద్ధం మూలంగా వియత్నాం ఆర్థిక వ్యవస్థ ఘోరంగా దెబ్బతిని పోయింది. సాగుకి లాయకీ అయిన భూములు ాంబుల మూలంగా ధ్వంసం కావడం, లేదంటే ఏజెంట్ ఆరెంజ్ రసాయనాల మూలంగా దెబ్బతిని పోవడమో జరిగింది.

## మహిళా సాధికారతకు మరింత కృషి జరగాలి...

### ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### మహిళా ఉపాధ్యాయినిలకు సన్మానం

నర్సంపేట అక్షిత ప్రతినిధి


అణగారిన వర్గాల కోసం, మహిళల అక్షరాస్యతకై జీవన పర్యంతం పోరాడిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా మహిళా సాధికారత కోసం మరింత కృషి జరగాల్సిన అవసరం ఉందని అప్పలరావుపేట హైస్కూల్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పల రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 144వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా వేడుకలు నిర్వహించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు గీత భూలక్ష్మి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శోభారాణిలను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికలు అని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇప్పటికీ వారి పైన దాడులు, ప్రతీకార చర్యలు జరుగుతున్నాయన్నారు. వీటిని నిరోధించినప్పుడే పూలే ఆశయాలు ఆచరణలో నెరవేరుతాయన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత ,యాకయ్య, భూలక్ష్మి వెంకట్రాజం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా సావిత్రి బాయి పూలే 194 జయంతి

ఖమ్మం /అక్షిత బ్యూరో :

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రం లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యడవల్లి నాగరాజు ఆధ్వర్యంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పాల్గొని సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అభ్యున్నతికి ఆమె మార్గం చూపారన్నారు .బహుజనుల కోసం ఆమె కృషి చేశారని ఆయన అన్నారు. ఆమె జయంతి సందర్భంగా ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టిగుండ్ల విజయ్ మండల ఉపాధ్యక్షులు గోలుసు పవన్ కార్యదర్శి గుండు మహేష్ సోమనబోయిన సాయి నవీన్ కడియాల నరేష్ కమర్లపూడి అయ్యప్ప జెర్రిపోతుల బాబి మందడపు పృథ్వి తోట ధనుస్సు పల్లపు రంగ యడవల్లి అనిల్ రాచకొండ అయ్యప్ప అశిప్ వెంకన్న మములోజు దేవపోంగు నరేందర్ గట్టిగుండ్ల సురేందర్ గోపిదేశి సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# యాక్షన్ ప్లాన్ లక్ష్యం...2050

### రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్

### ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం

### పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు

### జలమండలి బోర్డు సమావేశంలో సిఎం రేవంత్ దిశానిర్దేశం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలని దిశానిర్దేశించారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్‌స్టలెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం హైదరాబాద్ జలమండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ÷రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్టిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. ల్ట÷దరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశిరచిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్‌స్టలెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్ లు తయారు చేయించాలని చెప్పారు. ంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# సిడ్నీలోనూ తేలిపోయారు..

## మరోసారి నిరాశపరిచిన భారత బ్యాటింగ్

## తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులకు ఆలౌటైన టీమిండియా

## తొలి వికెట్ కోల్పోయిన ఆసీస్

**అక్షిత ప్రతినిధి :**

ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 5వ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులకు ఆలౌటైన భారత జట్టు.. అనంతరం ఆటముగిసే సమయానికి ఆస్ట్రేలియా జట్టుకు బిగ్ షాక్ ఇచ్చింది. 2 పరుగుల వద్ద ఉస్మాన్ ఖవాజాను పెవలియన్ చేర్చన బుమ్రా ఊహించని షాక్ ఇచ్చాడు. ఇక తొలి రోజు ఆట ముగిసే సమయానికి సామ్ కొన్‌స్టాస్ 7 పరుగులతో నాటౌట్‌గా వెనుదిరిగాడు. అంతకుముందు టాస్ గెలిచిన భారత జట్టు కేవలం 185 పరుగులకే ఆలౌట్ అయింది. టీమ్ ఇండియా తరపున రిషబ్ పంత్ అత్యధికంగా 40 పరుగులు చేశాడు. 26 పరుగుల వద్ద రవీంద్ర జడేజా ఔటయ్యాడు. శుభ్‌మన్ గిల్ 20 పరుగులు చేయగా, విరాట్ కోహ్లీ 17 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్కాట్ బోలాండ్ 4 వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్ 3 వికెట్లు తీశాడు. పాట్ కమిన్స్ 2 వికెట్లు తీశాడు. నాథన్ లియాన్ ఖాతాలో ఒక వికెట్ చేరింది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో రోహిత్ శర్మ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. రోహిత్ శర్మకు విశ్రాంతి ఇచ్చారు. అయితే గాయం కారణంగా ఆకాశ్ దీప్ ఈ మ్యాచ్ ఆడడం లేదు. శుభ్‌మన్ గిల్ తిరిగి రాగా, ప్రసిద్ధ్ కృష్ణకు అవకాశం లభించింది. రిషభ్ పంత్(98 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 40), రవీంద్ర జడేజా(95 బంతుల్లో 3 ఫోర్లతో 26) టాప్ స్కోరర్లుగా నిలిచారు. చివర్లో బుమ్రా(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22) విలువైన పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్కాట్బోలాండ్(4/31) నాలుగు వికెట్లతో చెలరేగగా.. మిచెల్ స్టార్క్(3/49) మూడు వికెట్లు పడగొట్టాడు. ప్యాట్ కమిన్స్(2/37) రెండు వికెట్లు దక్కాయి. నాథన్ లయన్ ఓ వికెట్ తీసాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో కేఎల్ రాహుల్(4) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ కాసేపటికే యశస్వి జైస్వాల్(10)ను బోలాండ్ స్టన్నింగ్ డెలివరీతో పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి విరాట్ కోహ్లి రాగా..



ఎదుర్కొన్న ఫస్ట్ బాల్‌కే అతనికి లైఫ్ లభించింది. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్‌ను కోహ్లి వెంటాడగా.. స్లిప్‌లో ఉన్న స్మిత్ వైపు దూసుకెళ్లింది. అయితే అతను బంతిని అందుకునే క్రమంలో నేలకు తాకడంతో అంపైర్ నాటౌటిచ్చాడు. ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఔటయ్యే ప్రమాదం నుంచి కోహ్లి బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.




శుభ్‌మన్ గిల్‌తో కలిసి ఆచితూచి ఆడాడు. ఓపికగా ఆడిన ఈ జోడీని నాథన్ లయన్ విడదీసాడు. తొలి సెషన్ ఆఖరి బంతికి శుభ్‌మన్ గిల్ అనవసర షాట్‌తో పెవిలియన్ చేరాడు. దాంతో భారత్ 57/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. క్రీజులోకి రిషభ్ పంత్ రాగా.. రెండో సెషన్ ప్రారంభమైన కాసేపటికే కోహ్లి(17) మరోసారి తన బలహీనతను బయటపెట్టుకున్నాడు. మళ్లీ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని వెంటాడి పెవిలియన్ చేరాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన జడేజాతో కలిసి పంత్ పోరాడాడు. శరీరాన్ని అడ్డుపెట్టి క్రీజులో నిలబడ్డాడు. పిచ్‌పై అనూహ్య బౌన్స్ ఉండటంతో బంతి అనేకసార్లు రిషభ్ పంత్ శరీరానికి తాకింది. 107/4 స్కోర్‌తో టీమిండియా టీ బ్రేక్‌కు వెళ్లింది. చివరి సెషన్‌లోనూ పంత్-జడేజా ఓపికగా బ్యాటింగ్ చేశారు. పదే పదే బంతులు రిషభ్ పంత్‌కు తాకాయి. దెబ్బల వల్లనో ఏమో తెలియదు కానీ 97 బంతులు ఓపికగా ఆడిన పంత్.. అనసవర షాట్‌తో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. ఆ మరుసటి బంతికే నితీష్ కుమార్ రెడ్డి గోల్డెన్ డకౌటయ్యాడు. దాంతో భారత్ కోలుకోలేకపోయింది. కాసేపటికే జడేజా(26) కూడా ఔటవ్వగా.. సుందర్ పోరాడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్నికమిన్స్ పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 148 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా సాగింది. ఈ పరిస్థితుల్లో జస్‌ప్రీత్ బుమ్రా.. ప్రసిధ్ కృష్ణ, సిరాజ్‌లతో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జట్టుకు 185 పరుగుల గౌరవ ప్రదమైన స్కోర్ అందించాడు.

భారత్: జస్ప్రీత్ బుమ్రా (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

ఆస్ట్రేలియా: పాట్ కమిన్స్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాన్స్, మార్నస్ లాబుస్‌చాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ (వికెట్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, స్కాట్ బోలాండ్.




# రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్ ముగిసినట్లే!!

## 5వ టెస్ట్ ప్లేయింగ్ 11లో కనిపించని రోహిత్ పేరు

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన చివరి టెస్ట్ ఆడకుండానే రిటైర్మెంట్ చేయనున్నాడా? అందుకు ఔననే సమాధానం వస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో చివరి టెస్ట్ అంటే 5వ టెస్ట్ ప్లేయింగ్ 11లో రోహిత్ శర్మ పేరు కనిపించలేదు. ఇప్పటికే పేలవ ఫాం ఓ పక్క, కెప్టెన్సీ వైఫలం మరో పక్కా.. ఇలా ఎన్నో విమర్శల మధ్య మరో సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 3 జనవరి 2025 రోజు భారత క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఏదైనా గాయం లేదా మరేదైనా కారణాల వల్ల జట్టు కెప్టెన్ ప్లేయింగ్-11కి దూరంగా ఉండాల్సి రావడం గమనార్హం. సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను చేర్చలేదు. ఆ తర్వాత ఇప్పుడు రోహిత్ టెస్ట్ కెరీర్‌పై ప్రశ్నార్థకమైంది. సిడ్నీలోని ఎస్‌సీజీలో జరుగుతున్న చివరి టెస్టు నుంచి రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఆ తర్వాత, రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్ ముగిసినట్లేనని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు అతను ఎర్రటి బంతితో టీమ్ ఇండియా కోసం ఆడటం ఎప్పటికీ కనిపించదా అనే ప్రశ్న తలెత్తుతుంది. అవును.. ఇప్పుడు రోహిత్ శర్మ టెస్టు కెరీర్ ప్రమాదంలో పడింది. భారత క్రికెట్ జట్టు అత్యుత్తమ కెప్టెన్‌లలో ఒకరైన రోహిత్ శర్మను సిరీస్ మధ్యలో జట్టు ప్లేయింగ్-11 నుంచి తొలగించారు. అతని ప్రస్తుత ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే, మెల్‌బోర్న్‌లో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్ తనకు చివరిదని చెబుతున్నారు. అతని టెస్ట్ కెరీర్‌కు వీడ్కోలు మ్యాచ్ ఆడకుండానే వీడ్కోలు పలికాడని చెబుతున్నారు. ఇప్పుడు అతనికి వైట్ జెర్సీ ఫార్మాట్‌లో అవకాశం లభించే అవకాశం లేదు. ఎందుకంటే, గత కొంత కాలంగా టెస్టుల్లో హిట్ మ్యాన్ ఆడుతున్న తీరు అతడి టెస్టు కెరీర్ కు ఫుల్ స్టాప్ పడబోతోందని సూచిస్తోంది. సిరీస్‌లో ఈ అనుభవజ్ఞుడైన ఆటగాడు చాలా పేలవంగా ఆడాడు.

# మే(జో)కిన్ ఇండియా!

## దేశంలో తయారీ రంగం కుదేలు

## ఏడాది కనిష్ఠానికి వృద్ధిరేటు డౌన్

## డిసెంబర్‌లో 56.4గానే నమోదు

## కొత్త ఆర్డర్లు లేక పడకేసిన ఉత్పత్తి

'మేకిన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అంటూ గడిచిన పదేండ్లుగా ఊదరగొడుతున్న కేంద్రంలోని ఎన్డీయే సర్కారు ఆర్భాట ప్రచారమంతా ఉత్తదేనని తేటతెల్లమైంది. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన తయారీ రంగం గతంలో ఎన్నడూ చూడని గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. ఉత్పాదక రంగంలో వృద్ధిరేటు ఏకంగా 12 నెలల కనిష్ఠాన్ని చేరుకోవడమే ఇందుకు రుజువు. డిసెంబర్‌లో మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 56.4కే పరిమితమైంది. కొత్త ఆర్డర్లు లేకపోవడంతో ఉత్పత్తిలో పెరుగుదల కనిపించకుండా పోయిందని హెచ్ఎస్‌బీసీ తాజా సర్వే తేల్చిచెప్పింది.

**న్యూఢిల్లీ,**

దేశ జీడీపీలో 17 శాతం వా టా కలిగిన తయారీ రంగం అంతకంతకూ కుదేలవుతున్నది. కొత్త ఆర్డర్లు లేకపోవడంతో పరిశ్రమల్లో ఉత్పత్తి దారుణంగా పడిపోతున్నది. దేశంలోని పరిశ్రమల్లో ఉత్పత్తి తీరుతెన్నులకు అద్దం పట్టే హెచ్ఎస్‌బీసీ-మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) గణాంకాలే ఈ విషయాన్ని ధ్రువపరుస్తున్నాయి. కేంద్రంలోని ఎన్డీయే సర్కారు తీసుకొంటున్న విధానపరమైన నిర్ణయాల్లో లోపమే ఇందుకు కారణమని పారిశ్రామికవేత్తలు ఆరోపిస్తున్నారు.

### ఆర్డర్లు లేకపోవడంతో..

తయారీ రంగానికి సంబంధించి పారిశ్రామిక ఉత్పత్తుల్లో వృద్ధిరేటును బేరీజువేసే మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ మరింతగా పతనమైంది. గత నవంబర్‌తో పోలిస్తే మరింతగా తగ్గి డిసెంబర్‌లో 56.4కు పరిమితమైంది. ఇది 12 నెలల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. తయారీ రంగంలో కొత్త అవకాశాలు సన్నగిల్లడంతో ఆర్డర్లు తగ్గి ఉత్పత్తిలో పెరుగుదల మందగించిందని సర్వే అభిప్రాయపడింది. భారతీయ మార్కెట్‌లో నెలకొన్న దుస్థితికి ఇది నిదర్శనంగా తెలుస్తున్నది. అంతకుముందు నెల నవంబర్‌లో 56.5 శాతంగా నమోదైన వృద్ధిరేటు మరింతగా తగ్గడంతో దేశంలో వ్యాపార-పారిశ్రామిక నిర్వహణ పరిస్థితులు ఇంకా దిగజారాయని సర్వే అభిప్రాయపడింది.

### పోటీ, ఒత్తిళ్లు

తయారీరంగం ఈ స్థాయిలో గడ్డుపరిస్థితులు ఎదుర్కోవడానికి 5 శాతం కంటే ఎక్కువగా కొనసాగుతున్న ద్రవ్యోల్బణం, పోటీ, ఒత్తిళ్లే కారణమని సర్వే అభిప్రాయపడింది. ప్రతీ పది కంపెనీలో కేవలం ఒక్క కంపెనీ మాత్రమే అదనపు కార్మికులను నియమిస్తుండగా, ప్రతీ పదిలో రెండు కంపెనీలు ఉద్యోగులను తీసివేస్తున్నట్టు సర్వే పేర్కొంది.

### భవిష్యత్తులోనూ కష్టమే!

'భారతీయ తయారీ రంగ కార్యకలాపాలు మందగమనంలో కొనసాగుతున్నాయి. గత ఏడాది వచ్చిన కొత్త ఆర్డర్లలో చెప్పుకోదగ్గ వృద్ధేమీ కనిపించలేదు. దీంతో ఉత్పాదక రంగంలో భవిష్యత్తు వృద్ధి బలహీనమే అని చెప్పవచ్చు'

# కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో బీసీ కులగన చేస్తుంది

## యంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**నల్గొండ అక్షిత బ్యూరో**

ఈరోజు ఢిల్లీలోని చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో బీసీ కుల గణన చేస్తుందన్నారు మీ పదేళ్ల పాలనలో ధర్నా చౌక్ ని లేకుండా చేసి బీసీలను విస్మరించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది ఇప్పుడుకవిత బి సి ల కోసం ధర్నా చేయడం విడ్డురంగా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ చేసే బీసీ కులగనన మేము ధర్నా చేయడం వలనే వచేసిందని చెప్పుకోవడానికే ఎమ్మెల్సీ కవిత ఈరోజు ధర్నా కార్యక్రమం చేస్తున్నారుఇందిరా పార్కులో కాదు మీ నాయన ఫామ్ హౌస్ ముందు ధర్నా చెయ్గత పది సంవత్సరాలలో బీసీలను పట్టించుకున్న దాఖలాలు లేవుబీసీలను విస్మరించింది బిఆర్ఎస్హనుమంతరావు, కేశవరావు,డి శ్రీనివాస్ ప్రస్తుతం మహేష్ కుమార్ గౌడ్ లాంటి బీసీలకు పెద్ద పీట వేసి పీసీసీ అధ్యక్షుల ను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారుమీకు బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే మీ పార్టీ అధ్యక్షునిగా బీసీని ప్రకటించండిరాహుల్ గాంధీ అయినా రేవంత్ రెడ్డిదైనా కాంగ్రెస్ పార్టీది ఒకటే నిర్ణయం ఉంటుందివీలైతే మీరు కూడా కులగనన లో భాగస్వాములై సహకరించండికానీ ప్రజలను తప్పుదోవ పట్టించకండిమీకు ధర్నా చేసే అధికారం లేదన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను సందర్శించి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆదర్శ పాఠశాలలోని తరగతి గదులన్నీ కలియతిరిగి ఎంతమంది విద్యార్థులు విద్యార్థినిలు చదువుతున్నారు. హాస్టల్లో ఎంతమంది విద్యార్థులు ఉంటున్నారనే విషయాలకు సంబంధించి ఆరా తీశారు. ఆదర్శ పాఠశాలకు కిచెను డైనింగ్ హాలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని మంజూరు. చేయించి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భారతదేశ మొట్టమొదటి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయురాళ్ళకు సన్మానం



చేశారు. అదేవిధంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మిమ్మల్ని ఎంతో కష్టపడి చదివిస్తున్నారని చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి మీ తల్లిదండ్రుల పేరు ఈ ప్రాంత పేరు నిలబెట్టాలని సూచించారు.

# పునఃశ్చరణ తరగతులను ప్రారంభించిన అదనపు డీసీపీ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఎంపిక చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందికి మడికొండ లోని సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన రెండు రోజుల పునఃశ్చరణ శిక్షణ తరగతులను అదనపు డీసీపీ రవి ప్రారంభించారు. శిక్షణ భాగంగా సిబ్బందికి శారీరక వ్యాయామం తో పాటు శాంతి భద్రతల పరిరక్షణకై నిర్వహించాల్సిన విధులపై శిక్షణ అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిటీసి వైస్ ప్రిన్సిపల్ రమణ బాబు, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, మంగీలాల్, ఆర్ఐ ఉదయ భాస్కర్, సబ్ ఇన్స్ స్పెక్టర్,లలితతో పాటు ఇండోర్,అవుట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సంవత్సర సంబురాల్లో వరంగల్ పోలీస్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి పోలీసులు, వివిధ రంగాలకు చెందిన అధికారులు, ప్రజలు, పాఠశాల చిన్నారులు, మీడియా ప్రతినిధులు పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా డిసిపిలు, అదనపు డిసిపిలతో కల్సి కేక్ కట్ చేసారు. అనంతరం జోన్లవారిగా పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు, పోలీస్ అధికారుల సంఘం నాయకులు, వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు, పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలు, పూల మొక్కలు మిఠాయిలను అందజేసి నూతన సంవత్సర శుకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడతూ ముందుగా అధికారులకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేస్తూ, తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలని, మరింత ఉత్సహంగా విధుల్లో రాణిస్తూ శాంతి భద్రతలను నియంత్రించడంలో అనుక్షణం మరింత శ్రమించాల్సి వుంటుందని. అలాగే ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగించే రీతిలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ వేడుకల్లో డిసిపిలు రవీంద్రరాజమహేంద్రనాయక్ ,ఏ.ఎస్పీ మనాన్ భట్,అదనపు డిసిపిలు రవి,సురేష్‌తో పాటు ఎసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలతో పాటు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తిని సన్మానించిన ఆద్య హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నారగాని రాంప్రసాద్ గౌడ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తిని ఖమ్మం నగరానికి చెందిన ఆద్య హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నారగాని రాంప్రసాద్ గౌడ్ ఖమ్మంలో గల హాస్పిటల్లో శాలువాతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ దివ్య మూర్తి ప్రతిభను చూసి ఈ సన్మానం చేసినట్లు డాక్టర్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 89 చోట్ల సన్మానం జరిగింది అని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మై కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ అధినేత బూర సైదారావు గౌడ్ హాస్పిటల్ సిబ్బం పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి ని మర్యాదపూర్వకంగా కలిసిన బోయిన వేణు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం నగరంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని వారి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## -ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు పోలీస్ అధికారులతో కోడిపందేల నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్ మండల గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కోడిపందేలు జూదం నిర్వహణకు తోటలు భూములు గెస్ట్ హౌస్ లు ఇచ్చి



ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. బెట్టింగ్ పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

### చైనీస్ మాంజా అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు

చైనీస్ మాంజా వినియోగం అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మానవ ప్రాణాలకు పక్షులు జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజపై ఎస్ హెచ్ వో లందరూ సీరియస్ గా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం కమిషనరేట్ లో షాపుల్లో నాన్ బయో డీగ్రేడబుల్ సింథటిక్ ఉత్పత్తులతో తయారు చేసిన నిషేధిత చైనీస్ మాంజాను కలిగి ఉన్న అమ్ముతున్న దుకాణాలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రధానంగా మాంజా కొనుగోలు చేసే కస్టమర్లు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంపౌండ్ వాల్స్ లేదా రెయిలింగ్ ఉన్న భవనాల నుంచి గాలిపటాలు ఎగురవేయాలని అధికారులు ప్రజలను కోరారు. మానవ ప్రాణాలకు పక్షులకు జంతువులకు హాని కలిగించకుండా ఉండటానికి చైనీస్ మాంజాను కొనుగోలు చేయవద్దని సూచించారు. స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

# ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త, భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని,రచయిత్రి, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వీర వనిత కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్త జ్యోతిరావు పూలేతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. తొలితరం మహిళా ఉద్యమకారిణి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ యం. లక్ష్మి, మాజీ యం పి పి నాగటి ఉపేందర్, సామాజిక కార్యకర్త నోముల యాదగిరి, పెరుమండ్ల నవీన్ కుమార్, నాగటి రవి, సుర్వి రమేష్ గౌడ్, సుర్వి నరేష్ గౌడ్, నోముల అజయ్ పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా స్థాయి ఆంగ్ల భాష ఒలింపియాడ్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**వరంగల్, అక్షిత బ్యూరో:**



తెలంగాణా రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిర్వహించిన వరంగల్ మండల స్థాయి ఆంగ్ల ఉపన్యాసం, ఒలింపియాడ్ వ్రాత పరీక్ష పోటీలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, క్రిష్ణ కాలనీ లో నిర్వహించారు. మండలంలో వివిధ పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా ఆంగ్ల లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జనవరి 18 న జరగబోయే వరంగల్ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారనీ ఉపన్యాస పోటీలలో క్రిష్ణ కాలనీ విద్యార్థులు ముదాస్సిర్ ప్రథమ బహుమతి, భార్గవి ద్వితీయ బహుమతి, దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని మనస్వినీ తృతీయ బహుమతి గెలుపొందారన్నారు. ఒలింపియాడ్ వ్రాత పరీక్ష పోటీలలో నరేంద్ర నగర్ పాఠశాల విద్యార్థి రేహాన్ ప్రథమ బహుమతి, దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు హాసిని ద్వితీయ, కడారి మనస్వినీ తృతీయ బహుమతి సాధించారు. విజేతలకు కలాం ఫౌండేషన్ బహుమతులను స్పాన్సర్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వంశీమోహన్,మండల కన్వీనర్లు డాక్టర్ మస్నా వెంకటేశ్వర్లు, ఆనందాచారి,భూముల రాజేష్, ఉపాధ్యాయులు గందె రమేష్,విజయారాణి,నళిని పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మండల యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఇబ్రహీంపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం రోజు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలుర ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా వారు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలురు ఇబ్రహీంపట్నంలో గల సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహానికి పూలమాలవేసి, గురుకుల పాఠశాల,కళాశాల మహిళా ఉపాధ్యాయులను శాలువతో సన్మానించడం జరిగింది. వారికి సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుగంధ మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె తన జీవితంలో ఎన్నో అడ్డంకులను, ఎదుర్కొని కష్టపడి బాలికల విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహనీయురాలు అని, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వరూధిని,మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్, ఎస్కే జహీర్ ఆజాద్, జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు కే రవి,బి అరుణ, మండల కార్యదర్శులు డి భాగ్యశ్రీ, హుస్సేన్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, పుష్ప, నవ్య, స్వతంత్ర , తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు మొదలు ..

### సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలి..

### జిల్లాలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి..

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షిత బ్యూరో**



సావిత్రిబాయి పూలే త్యాగాలతోనే సమాజంలో మార్పు మొదలు అయిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో సావిత్రిబాయి పూలే జయంతి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దేశంగా అవతరించక ముందే దేశంలో ఉన్న అణగారిన సమాజం కోసం, స్త్రీల హక్కుల కోసం విద్య కోసం మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన కోసం పోరాటం చేశారని వారి పోరాట ఫలిత మూలంగానే నేడు స్త్రీలు స్వేచ్ఛ సమానత్వ సోదరభావ హక్కులు పొందుతూ చదువుకోగలుగుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే మహాత్మా జ్యోతిరావు పూలే భార్య అయిన సావిత్రిబాయి పూలే కృషి త్యాగం పోరాటం మూలంగానే నేడు మహిళలు విద్యను అభ్యసించే హక్కును పొందుతున్నారని తెలిపారు. నాడు సావిత్రిబాయి పూలే చేసిన కృషి, త్యాగం మూలంగానే నేడు ఆధునిక భారతదేశ చరిత్రలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రకి ఎక్కడమే కాకుండా నిజమైన చదువుల తల్లిగా పిలువబడుతూ మేధావులు చేత, విద్యావంతుల చేత,సామాన్యుల చేత మన్ననలు పొందుతున్నారని అన్నారు. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో, ఖండాలా తాలూకాలోని నయాగావ్ గ్రామంలో జనవరి 3 న 1831 లో సావిత్రిబాయి జన్మించింది. ఆనాటి సామాజిక కట్టుబాట్ల దృష్ట్యా తన తొమ్మిదవ యేటనే జ్యోతిరావు పూలేతో సావిత్రిబాయికి వివాహం జరిగిందని పూలే దంపతులకి వివాహమైన తదనంతరం సాంప్రదాయక జీవితంలో భాగంగా పిల్లలు కనాలని ఆలోచన లేకుండా సమాజంలో వెనుకబాటుకి గురవుతున్న పీడితులే తమ బిడ్డలుగా భావించి సొంత బిడ్డల్ని కూడా లేకుండా అణగారిన సమాజం కోసం,మహిళల అభ్యున్నతి కోసం సామాజిక రాజకీయ పోరాటాలు చేశారని అన్నారు. మహిళల సామాజిక రాజకీయ హక్కుల కోసం, మహిళల విద్య కోసం పూలే దంపతులు మనో సంకల్ప బద్ధులై మొట్టమొదటిసారిగా 1848 లో పూణేలో ఒక ఇంట్లో బాలికల పాఠశాలను ప్రారంభించారు. నిరక్షరాస్యులైన సావిత్రిబాయిని మహాత్మా జ్యోతిరావు పూలేనే స్వయంగా విద్యావంతురాలని చేసి తాము స్థాపించిన పాఠశాలకి ప్రధాన మహిళా విద్యావంతురాలని చేశాడు. వారి స్థాపించిన మొదటి పాఠశాలలో 9 మంది విద్యార్థులు చేరగా వారికి సావిత్రిబాయి పూలే గారే ప్రధానోపాధ్యాయురాలు. వీరు స్థాపించిన మొదటి పాఠశాల ఆరు నెలలపాటు కొనసాగి మూతపడింది. కొన్ని నెలల తర్వాత మరొక భవనంలో మళ్లీ పాఠశాలని ప్రారంభించారు, అది నిర్వహిస్తున్నందుకుగాను నాటి సామాజిక పరిస్థితుల దృష్ట్యా తీవ్రమైన వ్యతిరేకతని పూలే దంపతులు ఎదుర్కొన్నారని తెలిపారు. సమాజం లో మార్పు ఉపాధ్యాయ వృత్తి తోనే సాధ్యం అవుతుందని మహాత్మా జ్యోతి బాపూలే తన భార్య ని టీచర్ గా మార్చారని తెలిపారు. ఆమెను స్ఫూర్తి గా తీసుకొని ఆమె అడుగుజాడల్లో మనమందరం నడుస్తూ సమాజం లో మార్పు తేవటానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని తెలిపారు. ఉపాధ్యాయులు బడికి రాని పిల్లలని గుర్తించి తల్లిదండ్రుల ద్వారా వారిని బడికి పంపిల చూడాలని, అలాగే జిల్లాలో అక్షరాస్యత పెంచాలని సూచించారు. విద్యార్థులను సోషల్ మీడియా కి, మొబైల్ ఫోనులకి దూరంగా ఉండేలా అవగాహన కల్పించి వారికి అర్థం అయ్యేలా పాఠాలు భోధించి వారిని జీవితంలో ఉన్నత స్థాయి కి ఎదిగేలా చూడాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పదని వారితోనే సమాజం మార్పు సాధ్యం అవుతుందని సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఓ అశోక్,సంక్షేమ శాఖ అధికారులు లత, అనసూర్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు పద్మారావు,శ్రీలత, సాయి గౌడ్, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు ,మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...!

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఇతర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పులే 194 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తను భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సంఘసంస్కర్తగా సామాజిక స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రకమని సావిత్రిబాయి పూలే ఆశలను నెరవేరుస్తామని... ఆమె యొక్క చరిత్రను స్మరించి కోవలసిన అవసరం ఎంతైనా ఉందని... తాను అనుకున్న విద్యను అందరికీ అందేలా కృషి చేస్తామని... ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అల్వాల్ నర్సింగరావు మాదిగ, అల్వాల రాజు మాదిగ, జోగి రెడ్డి, శ్రీపతి ప్రశాంత్ మాదిగ , పాకాల కుమార స్వామి మాదిగ, తుడుం రాజ్ కుమార్ మాదిగ, ఆల్వాల అనిల్ కుమార్ మాదిగ, అల్వాల విజయ్ మాదిగ, తుర్కపల్లి శ్రీనివాస్ మాదిగ, మనపెల్లి భూమయ్య, కొల్లురి రవి, అలవాల సిద్ధులు, భావనడ్లపెల్లి శ్రీను, గుడ్ల మనోహర్, పెంటయ్య, చెప్పాల మల్లయ్య, బండారి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## సాహస యాత్రకు శ్రీకారం

మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిస్తున్న గ్లోబల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గురువారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైనట్లు సమాచారం. ఈ వేడుకలో మహేష్‌బాబు కూడా పాల్గొన్నారని తెలిసింది. అయితే ఈ కార్యక్రమానికి సంబంధించి చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే ఈ వేడుకకు సంబంధించినవిగా చెబుతున్న కొన్ని వీడియోలు సోషల్‌మీడియాలో కనిపించాయి. వేసవిలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని సమాచారం. అమెజాన్ అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఇందులో పలువురు హాలీవుడ్ నటీనటులు, సాంకేతిక నిపుణులు భాగం కాబోతున్నారు. అత్యున్నత సాంకేతిక హంగులు, వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్స్‌తో తనదైన శైలి ఇంటెన్స్ యాక్షన్, ఎమోషన్స్‌తో రాజమౌళి ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారని తెలిసింది. ఈ చిత్రానికి కీరవాణి సంగీతాన్నందిస్తుండగా, దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్నారు.



## బ్లూడ్రెస్‌లో వయ్యారాలు ఒలకబోస్తున్న శ్రద్ధా దాస్

## అల్లు అర్జున్‌ను నిందించొద్దు!



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై ప్రముఖ బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్ స్పందించారు. ఈ విషయంలో హీరో అల్లు అర్జున్‌ను నిందించాల్సిన అవసరం లేదని, ఎక్కువ మంది ప్రజలు రావడంతో ఈ ఘటన చోటు చేసుకుందని అన్నారు. 'సాధారణంగా దక్షిణాది వారికి సినీ తారల పట్ల అభిమానం చాలా ఎక్కువగా ఉంటుంది. రజనీకాంత్, చిరంజీవి, మహేష్‌బాబు, రామ్‌చరణ్, అల్లు అర్జున్ వంటి అగ్ర హీరోల సినిమాలు విడుదలైనప్పుడు అభిమానుల సందడి ఎక్కువగానే ఉంటుంది.



## పినాక అవతారం

కన్నడ కథానాయకుడు గణేష్ నటిస్తున్న సినిమా 'పినాక'. కొరియోగ్రాఫర్ బి.ధనంజయ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మాతలు. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులకు విజుల్ ట్రీట్‌ను ఇచ్చిందని మేకర్స్ చెబుతున్నారు. రుద్ర, క్షుద్ర పాత్రల్లో హీరో గణేష్ అవతారాలు ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి లోనుచేస్తాయని వారంటున్నారు. మునుపెన్నడూ ఎరుగని గ్రిప్పింగ్ స్టోరీ లైన్‌తో ఈ సినిమా రూపొందుతున్నదని, అద్భుతమైన విజువల్స్, బ్లాక్ మ్యాజిక్ ఎలిమెంట్స్‌తో సాగే భారీ పీరియాడిక్ డ్రామా ఇదని మేకర్స్ తెలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ త్వరలో తెలియరానున్నాయ్.

## భైరవం టీంకు నాని సపోర్ట్.. బెల్లంకొండ, అదితీ శంకర్ లుక్

ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న తాజా ప్రాజెక్ట్ భైరవం  నారా రోహిత్ , బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. అదితీ శంకర్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా నుంచి మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కోనసీమ అందాల మధ్య వచ్చే బ్యూటీఫుల్ లవ్ ట్రాక్ అప్‌డేట్ అందించారు మేకర్స్. బెల్లంకొండ, అదితీ శంకర్ కాంబోలో సాగే ఓ వెన్నెల పాటను న్యాచురల్ స్టార్ నాని లాంచ్ చేయబోతున్నాడు. జనవరి 3న సాయంత్రం 4:05 గంటలకు పాటను లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. హీరోహీరోయిన్లు పడవలో వెళ్తూ పాట పాడుకుంటున్న సాంగ్ లుక్ నెట్టింట చక్కర్లు కొడుతోంది.



## 'గేమ్ ఛేంజర్'.. పాటల కోసమే రూ.75 కోట్లు

తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్ సినిమాలంటేనే భారీ బడ్జెట్‌తో ఉంటాయి. స్టంట్స్‌కే కాదు సినిమాలో వచ్చే పాటల కోసం కూడా డబ్బులను కోట్లల ఖర్చు చేస్తుంటాడు శంకర్. అయితే శంకర్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో కియరా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇండియన్ 2 వంటి డిజాస్టర్ తర్వాత ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు శంకర్. అయితే ఈ సినిమాకు పాటలకు సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్‌ను పంచుకుంది చిత్రబృందం. ఈ సినిమాలో కేవలం పాటల కోసమే రూ. 75 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ విషయాన్ని సినీ విశ్లేషకుడు తరుణ్ ఆదర్శ్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సినిమాలో ఒక్కో పాటకు ఒక్కో ప్రత్యేకత ఉన్నట్లు వెల్లడించాడు.



## ఆదిభట్ల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:





ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు లో 29 లక్షల రూపాయలతో సిసి రోడ్డు %ы% అండర్ డ్రైనేజీ పనులు, 5వ వార్డు కొంగర కలాన్ లో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ముఖ్యఅతిథిగా విచ్చేసి శుక్రవారం రోజు ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, కౌన్సిలర్లు వనం శ్రీనివాస్, నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు జమ్ము శ్రీశైలం, పల్లె శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు, నాయకులు అమరేందర్ గౌడ్,గజ్జల బాబు,నరసింహ, వెంకటయ్య, అధికారులు ఏఈ శ్రావణ్ కుమార్, మేనేజర్ రమేష్, కాలనీవాసులు, మున్సిపాలిటీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంస్కర్త, తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

సామాజిక సంస్కర్త ,ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ మహానీయురాలి చిత్రపటానికి నియోజకవర్గ నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్,లోకేష్,భుజంగం,శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మహిళా హక్కుల ఉద్యమ కెరటం సావిత్రిబాయి పూలే...

నంగునూరు, అక్షిత ప్రతినిధి:



మహిళలఅభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిపారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి ఎండి ఇమ్రాన్, సాదుల పవన్ కుమార్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ స్త్రీ విద్యపై ప్రప్రధమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే కు ఘననివాళి అర్పిస్తున్నట్లు తెలుపుతూ కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి మనకు ఆదర్శమని అన్నారు. మహిళల హక్కులు, సామాజిక సమస్యలపై కూడా అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూల జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, బడే అశోక్, నాగేష్, రాజు, బడే నవీన్, యాదగిరి, బద్దుల అజయ్, బొజ్జ గోపి, కృష్ణ, దాసరి నర్సింలు, రాజయ్య, శంకరయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రూప్ 4 ద్వారా రెవిన్యూ శాఖ లో 47 మందికి ఉద్యోగాలు

### జిల్లా కలెక్టర్తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట అక్షిత బ్యూరో

సమస్య లతో వచ్చే ప్రజలకి సహాయం చేస్తూ వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇటీవల టి జి పి ఎస్ సి ద్వారా ఉద్యోగం పొందిన 47 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి రెవిన్యూ శాఖ లో పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించనందుకు అభినందనలు తెలిపారు.రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే ప్రజలతో మంచిగా ప్రవర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తికి చేరే విధంగా కృషి చేయాలని,కార్యాలయానికి సమయ పాలన పాటించాలని, ఎలాంటి అత్యాశ కి పోకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపరిటీడెంట్ పద్మారావు,సిబ్బంది,అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



# బెల్లం టీ తో రోగనిరోధక శక్తి పెరుగుతుంది

## ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట అక్షిత ప్రతినిధి





బెల్లం టి తాగడం వల్ల రోగ నిరోధక శక్తితో పాటు శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లక్ష్మా రెడ్డి ఏర్పాటుచేసిన బెల్లం టీ స్టాల్ ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. బెల్లం టి వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు కూడా మెరుగుపడుతుందని చెప్పారు.సాధారణ టీతో పోలిస్తే బెల్లం టీ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. బెల్లం టి వల్ల గ్యాస్ ఉబ్బరం పూర్తిగా తగ్గిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న వెంకటేష్, ఆకవరపు మధుబాబు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్,పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్,గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృధ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్,జెల్ల వెంకటేష్,మదూరు జ్యోతి, బత్తుల కృష్ణ, వనం చంద్రశేఖర్,కక్కిరేణి విజయ్,గంపల రామచంద్రారెడ్డి, రామిని రమేష్, నల్ల వెంకటరెడ్డి, కోట సుధాకర్,ఎండి అక్రమ్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, బత్తుల నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీతారాంరెడ్డి.



ఉప్పల్ అక్షిత ప్రతినిధి..

నూతన సంవత్సరము సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని శుక్రవారం రోజు ఉదయం జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీసీనియర్ లీడర్ సీతారాం రెడ్డి ప్రజాపాలనతో జన హృదయాల్లో చోటు సంపాదించిన సి.ఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి మరింత వన్నె తెచ్చారు అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## సావిత్రిబాయి పూలే కు సీనియర్ సిటిజన్స్ ల నివాళులు



చేర్యాల జనవరి 3 అక్షిత ప్రతినిధి:

సంఘసంస్కర్త తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, శుక్రవారం చేర్యాల పట్టణంలో ని పాత బస్టాండ్ వద్ద శుక్రవారం చేర్యాల ప్రాంత సీనియర్ సిటిజన్స్ కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు పందిళ్ళ నర్సయ్య మాట్లాడుతూ.. మహిళలకు విద్యను నిషేధించిన కాలంలో ఎన్నో ఆటంకాలు ఎదుర్కొని స్త్రీలకు విద్యను అందించిన మొట్ట మొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు. నిరక్షరాస్యులైనటువంటి మహిళా లోకాన్ని అక్షరాస్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యాయురాలై అనేకమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్ది విద్యను విస్తరింప చేశారని, వితంతు బాల్య వివాహాలను నిర్మూలించి సంఘసంస్కర్తగా కీర్తి ప్రతిష్టలు గడించారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ బొలగం సత్యనారాయణ గౌడ్, బొమ్మగోని అంజయ్య గౌడ్, సింగీతం రామచంద్రారావు, కందుకూరి సిద్ధి లింగం, అందే అశోక్, ఇప్పకాయల పవన్, మీస పార్వతి, మీస సత్యనారాయణ, ఘనపురం యాదయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, విద్యార్థులు నందిని, రాజ్ నందన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

వరంగల్, అక్షిత బ్యూరో:

ఆరెల్లి బుచ్చయ్య ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఖిలా వరంగల్ సంయుక్తంగా, సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా కోట లోని ప్రభుత్వ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ఇంచార్జ్ హెడమాస్టర్ శైలంద్ర కుమార్ మాట్లాడుతూ, కుల వివక్షత ను, లింగ వివక్షతను సమాజంలో రూపుమాపి, బాలికా విద్యకు పూల బాట వేసిన మొట్ట మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయ్ పూలే మహిళ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే జీవించి వున్న ఆ కాలంలో, సంసాజంలో ఎన్నో రూగ్మతలు ఉన్నప్పటికీ, వాటన్నింటిని ఎదురక్కొన్న దీర వనిత అని కొనియాడారు. సన్మాన గ్రహీతలు గా ఆరెల్లి బుచ్చయ్య పాఠశాల నుండి శోభారాణి, బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మధ్య కోట నుండీ సౌభాగ్య ప్రాథమిక పాఠశాల, మధ్యకోట నుండీ లక్ష్మి, రాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల,రజిత, శుక్లంబరం సన్మానాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమ%శీ%లో కళాశాల, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సావిత్రి పూలే గొప్ప త్యాగశీలి

### –డాక్టర్ దాసి నాగరాజు



నిజాంపేట్, అక్షిత న్యూస్ :

మహిళల హక్కుల కోసం, సామాజిక సేవల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఓ గొప్ప త్యాగ శీలి సావిత్రి భాయి పూలే అని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. శుక్రవారం సావిత్రి భాయి పూలే జయంతి సందర్బంగా కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కారుణ్య వెల్ఫేర్ సొసైటీ కార్యకర్తలతో దాసి నాగరాజు సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్బంగా డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ 1831%-%1897 మధ్య కాలంలో భారతీయ మహిళా విద్యా రంగంలో వెలుగు మయమైన వ్యక్తిత్వం అని, ఆమె భారతీయ సమాజంలో మహిళల విద్యను ప్రోత్సహించి, వారి హక్కుల కోసం పోరాడిన తొలి మహిళలలో ఒకరు అని తెలిపారు. సావిత్రి భాయి పూలే 1831లో మహారాష్ట్రలోని నాయగావ్ గ్రామంలో జన్మించారు. ఆమెకు చిన్న వయస్సులోనే జ్యోతిరావు పూలేతో వివాహమైంది. అప్పటి సామాజిక పరిస్థితుల వల్ల మహిళలకు విద్యనేకాదు మరెన్నో హక్కులు కూడా దూరమయ్యాయి. తన భర్త జ్యోతిరావు పూలే సాయంతో సావిత్రి భాయి తన చదువును కొనసాగించారని తెలిపారు. 1848లో పూణేలో భారతదేశపు మొదటి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా సావిత్రి భాయి పూలే తన శిక్షణ ప్రక్రియను ప్రారంభించారు. ఈ పాఠశాలలో బాలికలకు విద్య ఇవ్వడం, వారికి ఆత్మస్థర్యం పెంచడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. అప్పటి సామాజిక పరిస్థితుల కారణంగా వారు అనేక అవమానాలను, ప్రతిబంధకాలను ఎదుర్కొన్నారు. కానీ తమ సంకల్పం వీడకుండా లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించారాని తెలిపారు. సావిత్రి భాయి పూలే మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడారు. ఆమె సత్యశోధక్ సమాజం అనే సంస్థ ద్వారా కులవ్యవస్థను, లింగ అసమానతలను వ్యతిరేకించారు. అంతేగాక, అనాధ పిల్లల సంరక్షణ, వితంతువుల పునరావాసం కోసం అనేక కార్యక్రమాలను చేశారు. 1897లో ప్లేగు వ్యాధి మహమ్మారిగా వ్యాపించినప్పుడు సావిత్రి భాయి తన ప్రాణాలను పణంగా పెట్టి బాధితులకు సేవచేశారని, సేవల మధ్యే ఆమె ప్లేగు వ్యాధి సోకి మరణించారని తెలిపారు. అసలైన సామాజిక సేవకు నిలువెద్దు నిదర్శనం సావిత్రి భాయి పూలే అని వివరించారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైసింగ్ సెక్రటరీ జోసెఫ్, కార్యవర్గ సభ్యులు కిరణ్ కార్యకర్తలు జానీ, అంజి,పాండు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గొప్ప దార్శనికురాలు

ఖమ్మం/అక్షిత బ్యూరో :



సావిత్రిబాయి పూలే చదువుల తల్లి గా కీర్తి ప్రతిష్టలు ఆర్జించి మహిళా అభ్యుదయానికి ఆర్థిక స్వవలంబనకు వారి సాధికారతకు చదువు ఆవశ్యకతను గుర్తించి అందుకు జీవితాంతం పాటుపడిన దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం స్థానిక వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా హాజరై ప్రసంగించారు.సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఫాతిమా షేక్ రమాబాయి చాకలి ఐలమ్మ వంటి వీరవనితలు కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత ఆర్జెసి కృష్ణ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణకుమారి మాజీ డిసి హెచ్ బి వెంకటేశ్వర్లు రిటైర్ లెక్చరర్ కృష్ణయ్య ఐ కె పి సిసి అనురాధ బిపి నాయక్ లు మాట్లాడారు.మహిళలు బయటకు రాని ఆనాటి పరిస్థితుల నేపథ్యంలో తన భర్త పూలే తో కలిసి స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే దార్శనికత తోనే నేడు పలువురు మహిళలు అనేక రంగాలలో విస్తరించుకొని మరిన్ని రంగాలలో దూసుకు వెళ్తున్నారని ప్రశంసించారు. చిన్న వయసులోనే వివాహం చేసుకున్నప్పటికీ చదువు ఆవశ్యకతను గుర్తించి అను చదువుకోవటమే కాకుండా మహిళలు కూడా చదువు అవసరాన్ని గుర్తించి అందుకు నిరంతరం పాటుపడుతూ పూర్తిగా తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.పలు మహిళా సంఘాలు మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళల అభ్యున్నతికి అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.వీరనారీ మణుల ఆశయ సాధన సమితి వీర నారీమణుల ఆశయ సాధనకు కృషి చేయడం పట్ల అభినందనలు ప్రకటించారు. రిటైర్డ్ లెక్చరర్ రమేష్ బాబు సమితి గౌరవ సలహాదారులు బానోతు తారా దేవి రిటైర్డ్ హెడ్మాస్టర్ పెద్దపాక నాగభూషణం మరో గౌరవ సలహాదారుడు తెల్లకుల శ్రీనివాస్ లు ప్రసంగించగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి సమితి నాయకులు కార్యకర్తలు జ్యోతి స్పందన ప్రమీల కవిత భవాని త్రివేణి ఝాన్సీ విజయ వినీల శ్రీదేవి నాగేంద్ర కల్పన సుభద్ర జాన్ బీ సృజన లక్ష్మీ లతో పాటు ప్రత్యేక అతిధులుగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ ప్రజాసంకల్ ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ పగిళ్లపల్లి నాగేశ్వరరావు భూక్య రమేష్ ఉప్పెర శ్రీను లాయర్ వీరన్న రవీందర్ నాయక్ సంజీవరావు రవి వీరన్న నాయక్ పాల్గొన్నారు.

# పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 3 ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పిఆర్టియు రాష్ట్ర కార్యాలయంలో మొట్టమొదటిసారిగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పిఆర్టియు రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షురాలు వైరా మాజీ జడ్పిటిసి నంబూరు కనకదుర్గ ని రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ సంఘానికి మరియు విద్యార్థులకు డాక్టర్ నంబూరు కనకదుర్గ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పింగళి శ్రీపాల్ రెడ్డి పులగం దామోదర్ రెడ్డి కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గ పిఆర్టియు ఎమ్మెల్సీ అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు గుండు లక్ష్మన్ వంగా మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల స్థలం కబ్జా చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**పాఠశాల రహదారి గేటును ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వినతి పత్రం**

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి :**



పోచంపల్లి పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాల యొక్క గేటును తొలగించి రహదారిలో కట్టడాలను నిర్మిచారాని,యధావిధిగా గేటు నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్ర రెడ్డి,దుబ్బాక జగన్ మాట్లాడుతూ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పాఠశాల నిర్మాణం చేసినప్పటి నుండి ఉన్న దారిని తీసేసి అక్కడ గోడ నిర్మాణం చేపట్టారని అన్నారు గత కొన్ని ఏళ్లుగా దారి ఉన్నటువంటి వద్ద గోడ నిర్మాణం చేపట్టారని దానివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, గతంలో కూడా గేటు దారిని యధావిధిగా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించగా తాత్కాలికంగా పనులు నిలిపివేశారని పాఠశాలకు సెలవులు వచ్చిన సందర్భంలో తిరిగి గోడ నిర్మాణాన్ని పూర్తిగా నిర్మించారని,ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గారు పాఠశాల విషయంలో స్పందించి యధావిధిగా పాఠశాలకు గేటును ఏర్పాటు చేయాలని, గతంలో గేటు ఏర్పాటు చేయాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని డిఈఓ దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేసారని అన్నారు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అంటున్నారు కానీ ప్రభుత్వ బడుల స్థలాలను కాపాడడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వ పాఠశాల స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని పాఠశాలల యొక్క భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు మంచాల మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లౌడియా రాజు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వద్దేపల్లి యాదగిరి,ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలు పొందుపరచాలి

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి :**

సావిత్రిబాయి పూలే జీవితాన్ని వారి ఆశ సాధన కోసం కృషి చేయాలి వారి జీవిత చరిత్రను పార్టీ పుస్తకంలో పొందుపరచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున పోచంపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థులకు ఆదర్శనీయమని, ఆడపిల్లలకు చదువు కోసం మొట్టమొదటిసారి పాఠశాలను స్థాపించి వారికి విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త, అనేక అవమానాలను ఎదుర్కొని, నాటి మూఢచారాలకు వ్యతిరేకంగా మహిళలకు విద్యను అందించడమే ధ్యేయంగా పనిచేయడంలో అగ్రభాగాన నిలిచిన సావిత్రిబాయి పూలే, కృషి వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని, చదువుల తల్లి అంటేనే సావిత్రిబాయి పూలే అని, నాడు సమాజంలో ఉన్న అనేక సాంప్రదాయాలను ఎదిరించి బాలికలకు విద్యను అందించడం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలేను నేటి యువత స్మరించుకోవాలని ఆమె ఆశలను సాధించాలని పిలుపునిచ్చారు. జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నతమైన శిబిరాలు ఎదగాలని, వారి జీవిత చరిత్రలో పొందుపరచాలని, సావిత్రిబాయి జయంతి యొక్క జయంతిని ప్రభుత్వం అధికారం గా నిర్వహించడంతోపాటు వారి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడానికి స్వాగతిస్తున్నామని వారి ఆశ సాధన కోసం నిరంతరం చేస్తున్నామని, వారి ఆశయాలను పురుడు పోసుకొని జిల్లాలో ఒక బలమైన విద్యార్థ ఉద్యమం నిర్వహించడం కోసం ఈ వేదికగా కాబోతుందని, వారి ఆశయ సాధన కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎల్లప్పుడు పనిచేస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు మంచాల మధు, జిల్లా కమిటీలు శ్రీనివాస్ ,జగన్ నాయాక్, మండలం నాయకులు కార్తీక్,వికాస్,నవీన్ , కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అన్నింటికీ మూలాధారం సైన్స్

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచంలో అన్నింటికీ మూలాధారం సైన్స్ అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న డాన్ బోస్కో పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అంతేకాక సావిత్రిబాయి పూలే జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ అన్నది ప్రతిచోట, ప్రతిరోజు ఉంటుందని తెలిపారు. జీవనశైలిని సైతం మార్చే శక్తి సైన్స్ కు ఉందని, రిలేటివిటీ థియరీకి సైన్స్ పునాది వేసిందని అన్నారు. ప్రపంచంలో ప్రతి అంశానికి సైన్సు, గణితాలు పునాది వంటివి అని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు సైన్సు, గణితానికి సంబంధించి కనీసం ఒక్క పేజీ అయిన చదవడం అలవాటు చేసుకోవాలని, దీనివల్ల జీవనశైలిని మార్చుకోవచ్చని అన్నారు. కొన్ని రోజుల తర్వాత ఇదే జీవనశైలిగా మారుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సైన్స్ అభివృద్ధికి మంచి వాతావరణం ఉందని, విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ ద్వారా శాంతి సమాజాన్ని సృష్టిద్దామని పిలుపునిచ్చారు. అందరూ సైన్స్ అభివృద్ధి కోసం కృషి చేయాలని, సైన్స్ టెంపర్ పెరగాల్సిన అవసరం ఉందని, సైన్స్ లో వస్తున్న చాలెంజీలను ఎదుర్కొనే విధంగా తయారు కావాలని తెలిపారు. సైన్స్ తోనే అన్ని అభివృద్ధి చెందుతున్నాయని, ముఖ్యంగా ఎంతో వెనుకబడిన నల్గొండ ప్రాంతం సైన్స్ వల్లనే అభివృద్ధి అయిందని, ఇప్పుడు నల్గొండలో ఏటుచూసిన అభివృద్ధి స్పష్టంగా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల మదిలో సైన్స్ బోధన చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా బోధించాలని తెలిపారు. సివి రామన్ చెప్పిన కొటేషన్ ను ఆయన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేస్తూ “నా మతం సైన్స్. నేను సైన్స్ ని నమ్ముతానని” సి వి రామన్ తెలియజేశారన్నారు. జనవరి 3 ను ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతితో పాటు ,మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించునందున ఉపాధ్యాయులందరూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. మున్సిపల్ లో చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను బయటికి తీసేందుకు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయని ,వినడం కన్నా ప్రాక్టికల్ గా చూడడం ద్వారా ఎక్కువగా నేర్చుకోవచ్చని, విద్యార్థులు చిన్నప్పటినుండి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి స్వాగతోపన్యాసం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డాన్ బోస్కో స్కూల్ ప్రిన్సిపల్ బాలశౌరి ,ఉప రవాణా కమిషనర్ వాణి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు రోడ్డు భద్రతపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం రెండు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి విధ్యా వైజ్ఞానిక ప్రదర్శనను ముఖ్య అతిథులు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులు సైన్స్ ,గణితం, పర్యావరణం పై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించారు. కార్యక్రమం ప్రారంభంలో బాల భవన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.





# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గొప్ప దార్శనికురాలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సావిత్రిబాయి పూలే చదువుల తల్లి గా కీర్తి ప్రతిష్టలు ఆర్జించి మహిళా అభ్యుదయానికి ఆర్థిక స్వవలంబనకు వారి సాధికారతకు చదువు ఆవశ్యకతను గుర్తించి అందుకు జీవితాంతం పాటుపడిన దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని పలువురు వక్తలు కొనియాడారు.శుక్రవారం స్థానిక వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా హాజరై ప్రసంగించారు.సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఫాతిమా షేక్ రమాబాయి చాకలి ఐలమ్మ వంటి వీరవనితలు కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత ఆర్జెసి కృష్ణ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణకుమారి మాజీ డిసి హెచ్ బి వెంకటేశ్వర్లు రిటైర్ లెక్చరర్ కృష్ణయ్య ఐ కె పి సిసి అనురాధ బిపి నాయక్ లు మాట్లాడారు.మహిళలు బయటకు రాని ఆనాటి పరిస్థితుల నేపథ్యంలో తన భర్త పూలే తో కలిసి స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే దార్శనికత తోనే నేడు పలువురు మహిళలు అనేక రంగాలలో విస్తరించుకొని మరిన్ని రంగాలలో దూసుకు వెళ్తున్నారని ప్రశంసించారు. చిన్న వయసులోనే వివాహం చేసుకున్నప్పటికీ చదువు ఆవశ్యకతను గుర్తించి అను చదువుకోవటమే కాకుండా మహిళలు కూడా చదువు అవసరాన్ని గుర్తించి అందుకు నిరంతరం పాటుపడుతూ పూర్తిగా తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.పలు మహిళా సంఘాలు మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళల అభ్యున్నతికి అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.వీరనారీ మణుల ఆశయ సాధన సమితి వీర నారీమణుల ఆశయ సాధనకు కృషి చేయడం పట్ల అభినందనలు ప్రకటించారు. రిటైర్డ్ లెక్చరర్ రమేష్ బాబు సమితి గౌరవ సలహాదారులు బానోతు తారా దేవి రిటైర్డ్ హెడ్మాస్టర్ పెద్దపాక నాగభూషణం మరో గౌరవ సలహాదారుడు తెల్లకుల శ్రీనివాస్ లు ప్రసంగించగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి సమితి నాయకులు కార్యకర్తలు జ్యోతి స్పందన ప్రమీల కవిత భవాని త్రివేణి ఝాన్సీ విజయ వినీల శ్రీదేవి నాగేంద్ర కల్పన సుభద్ర జాన్ బీ సృజన లక్ష్మీ లతో పాటు ప్రత్యేక అతిథులుగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ ప్రజాసంకల్ ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ పగిళ్లపల్లి నాగేశ్వరరావు భూక్య రమేష్ ఉప్పెర శ్రీను లాయర్ వీరన్న రవీందర్ నాయక్ సంజీవరావు రవి వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# పి.ఎ.సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి ఆంగ్ల నూతన సంవత్సరం 2025 శుభాకాంక్షల వెల్లువ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు పి.ఎ.సి చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలియ జేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా పి.ఎ.సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకనంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన హఫీజ్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో పాటు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం ను పట్టుకున్న పోలీసులు

**చేర్యాల జనవరి 3 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ కేంద్రంలోఅక్రమంగా రేషన్ బియ్యం దాచి పెట్టినారని, నమ్మదగిన సమాచారం తో సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు చేర్యాల పోలీసులు కలిసి వెళ్లి 05 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, పట్టణానికి చెందిన పడకట్టు ఉమాపతి, దేవయ్య (రేషన్ డీలర్) ల పై చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.



# సావిత్రి పూలే జయంతి వేడుకలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ విద్యుత్తు డివిజన్ ఆఫీసు ఆవరణలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా అన్ని యూనియన్ల సంఘాల ఇంజనీర్స్ ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కార్మికులు కాంట్రాక్టర్స్ సావిత్రిబాయి చిత్రపటానికి బీసీ నాయకులు మారం శ్రీనివాస్ ఇంజనీర్స్ నాయకులు రవీందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మారం మాట్లాడుతూ దేశంలో ప్రథమ ఉపాధ్యాయులు కవయిత్రి సావిత్రిబాయి పూలే జనవరి 3న జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమని ప్రభుత్వానికి విద్యుత్ ఉద్యోగులన్నారు.సావిత్రిబాయి పూలే చదువు చెప్పిన భూమిగా వర్ణిస్తూ స్త్రీ విద్య విప్లవకర్త సావిత్రిబాయి పూలే ఆదర్శమని వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో 327 యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు రాజేశ్వరరావు, 1104 యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి షఫీ, నరేందర్రెడ్డి, టిఆర్వికెఎస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, సైదులు మైనార్టీ సంఘం రిజ్వాన్, సత్తార్ ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు ఏఈలు బాలు, అమర్ సింగ్, అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాస్, హరికిషన్, ఏఈ ప్రభాకర్, శివ, రవీందర్, నవీన్ రెడ్డి, నాగమణి, పద్మ, సీతారాములు, కృష్ణ, ఉదయ చారి, ఎల్లయ్య చారి, ప్రసాద్, విజయ శేఖర్, నరసింహ, అధికారులు సబ్ ఇంజనీర్లు కాంట్రాక్టర్లు ఉద్యోగులు సావిత్రిబాయి పూలే ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# రహదారి భద్రతతోనే మన భద్రత

జాతీయ రహదారి భద్రతా ఉత్సవాలు

పోస్టర్లు, బ్రోచర్స్ ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ అమిత్







మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

జాతీయ రహదారి భద్రత మాసంఅవగాహన కార్యక్రమం పోస్టర్లు, బ్రోచర్‌లను సబ్–కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ శుక్రవారం ఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలను చైతన్యవంతులు చేయాలని కోరారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. వీరస్వామి, తహసీల్దార్ ఎన్.హరిబాబు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో 10 కింటల పత్తి, డ్రిప్ సామాగ్రి దగ్ధం

పెన్ పహాడ్ అక్షిత న్యూస్



విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పూరిగుడిసె దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన రైతు కీర్తి ఎలమంచయ్య వ్యవసాయ క్షేత్రంలో కూరగాయలు పండించిన డ్రిప్పు సామాగ్రి , మరియు సుమారు 10 క్వింటాల్ పత్తి కరెంటు షార్ట్ సర్క్యూట్తో ధ్వంసం అయిందని 2 లక్షల పైన నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలియజేశారు. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తుల సహాయంతో మంటలు ఆరిపారు. అప్పటికే పూరి గుడిసె పూర్తిగా దగ్ధమై కూరగాయల డ్రిప్ సామాగ్రి, పదికింటల పత్తి పూర్తిగా దగ్ధమైనది. భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఆందోళనలో రైతు కుటుంబం . వారికి ప్రభుత్వం, అధికారులు తక్షణ సహాయం అందించి వెంటనే ఆదుకోవాలని గ్రామస్తులు, రైతు సంఘాల డిమాండ్ చేశారు. ఘటన స్థలంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జానయ్య, లీడింగ్ ఫైర్ మాన్ శంకర్ సిబ్బంది సత్యనారాయణ పురుషోత్తం సందీప్ శ్రీధర్, స్థానికులు, జూలకంటి వెంకటరెడ్డి, సొంటి శ్రీను, చేరాల శంకర్, దేశ గాని లింగయ్య, కీర్తి శ్రీను,గూడుపురి సతీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశం కు శ్రీ గోదా కళ్యాణ ఆహ్వాన పత్రిక



రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలోని ఈ నెల 13న జరిగే గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రికను స్థానిక నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు అందజేశారు. ఆలయ కార్యక్రమాలు 10వ తేదిన జరిగే వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం, 11వ తేదిన జరిగే కుడారై ఉత్సవాలతో పాటు ధనుర్మాసంలో జరుగుతున్న రోజువారి ఉత్సవాలను ఎమ్మెల్యేకు వివరించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ ,సింగిరెడ్డి మల్లారెడ్డి ,గంగుల వెంకట్ రాజిరెడ్డి ,జినుకుల ప్రభాకర్, భక్తుల కృష్ణ గౌడ్, ఎండి రెహాన్ , గోదాసు పృథ్వీరాజ్ , వనం చంద్రశేఖర్ ,జిల్లా వెంకటేష్ , జమీరుద్దీన్, గోదాసు సుగ్రీవులు ,గుత్తా నర్సింహారెడ్డి, బట్టే సంతోష్, బొడ్డు సాలయ్య, ఉప్పు ప్రకాష్ బోడు శంకరయ్య, ఆలయ పూజారి గోవర్ధన చార్యులు ,కొంపెల్లి సురేష్ ,రాఘవుల అనంత కుమార్, శీల నాగభూష సోమ నరసింహ చారి, గంజి నరేష్, దొంత యాదగిరి, కొత్త మాస నవీన్ కుమార్, కౌలూరి రాజశేఖర్, చంద్రగిరి వెంకటేష్, భక్తులు ,నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి అవమానం

మునుగోడు,అక్షిత ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు పలు సంఘ నాయకులు మరియు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఎవరి దారిన వారు వెళ్లిపోవడంతో నిర్వాహకులు ఆదమరచడంతో సావిత్రిబాయి పూలే చిత్రపటం అంబేద్కర్ చౌరస్తాలో కింద పడిపోయి అద్దం పగలగా పలువురు చూసి



చదువుల తల్లికి అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కుబడిగా సావిత్రిబాయి పూలే పటాలు లేకపోవడంతో జిరాక్స్ పటాలకు పూలమాలలు వేసి చేతులు దులిపేసుకున్న అధికారులు.

# పిల్లల రక్షణ, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## -జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బి పాపిరెడ్డి

మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :




చిన్నపిల్లల హక్కుల కోసం ఉద్దేశించిన చట్టాల అమలులో భాగంగా పిల్లల రక్షణ, సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బి.పాపిరెడ్డి అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో బాలల హక్కులు, చట్టాల అమలు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ సభ్యులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జడ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో ఎలాంటి లోపాలు లేకుండా కృషి చేయాలన్నారు. రెండు రోజులపాటు ఇచ్చే శిక్షణలో బాలల హక్కులు, చట్టాలు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. స్నేహపూర్వకమైన బాలల న్యాయ సేవల పథకం-2024 లో భాగంగా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర పర్యవేక్షణలో ప్యానల్ న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలంటీర్లు, లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులతో చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీని ప్రకటించారు. ఈ మేరకు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు సెషన్స్ జడ్జి శారదా దేవి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర, ప్యానల్ అడ్వకేట్లు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి



కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ సబ్ కోర్టు జడ్జి సురేష్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి భవ్య లకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి మాజీ అధ్యక్షులు మేకల వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్య



కొమురవెల్లి అక్షిత న్యూస్:

కొమురవెల్లి మండలంలో మరి ముచ్చల గ్రామానికి చెందిన తలారి బాల నర్సయ్య (40) ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా, భార్యాభర్తల మధ్య గొడవ తరచూ జరగడంతో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కొమరవెల్లి ఎస్ఐ రాజు తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

చేర్యాల జనవరి 3 అక్షిత ప్రతినిధి:



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం చేర్యాల మండలం అర్జున్ పట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇంచార్జ్ హెచ్ఎం యశోద ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మూర్తి పర్యవేక్షణలో విద్యార్థిని సంధ్య ఆనాటి కట్టుబాట్లను ఎదుర్కొని చదువుకున్న సావిత్రిబాయి దృశ్య రూపంలో ప్రదర్శించారు.అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళలకు చదువు అందించడం కోసం శ్రమించిందని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, గంగ ప్రసాద్, కలకుర్తి సరిత, మరియు విద్యార్థులు కలిసి మహిళా ఉపాధ్యాయులు యశోద సరితలను మరియు అశ్వి ని ని సత్కరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎం.ఎ నగర్ నాయకులు..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. నూతన సంవత్సరము సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ కి మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఎ నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, కుడుకుంట్ల రాంబాబు జెనరల్ సెక్రెటరీ శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ , సురేష్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ పబ్లిసిటీ సెక్రెటరీ, శ్రీకాంత్ రాయి కోటి మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, నవీన్ నేత, అశోక్ గౌడ్, మధు ముదిరాజ్, పత్తి ప్రవీణ్ కుమార్ , నర్సింలు వారిని కలసి శాలువా తో సత్కరించి మొక్కను కూడా అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేశారు..



# సావిత్రి బాయి పూలే ఘనంగా జయంతి వేడుకలు..

## సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శం..





మేడ్చల్,అక్షిత బ్యూరో :

కుత్బుల్లాపూర్ నిజకవర్గం షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆర్ లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు అనంతరం ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయురాలు రచయిత్రి సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న జన్మించారు అని తెలిపారు సావిత్రిబాయి పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధానంగా మహిళల విద్యాభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి అందుకోసం పాటుపడ్డారు ఆమె భర్త జ్యోతిబాపూలే సహకారంతో బాలికలకు పాఠశాలలను ఏర్పాటు చేశారు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పితృ స్వామి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారు మహిళల హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారు సతీసహగమనం. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా భారత సమాజాన్ని తన రచనల ద్వారా చైతన్యపరిచారు తను మహిళలకు పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను బోధిస్తా ఉంటే అనేక ఆటంకాలను కల్పించేవారు తను పాఠశాలకు వెళ్లే దారిలో రాళ్లు విసిరే వాళ్ళు నానా బూతులు తిట్టేవారు వేధింపులకు గురి చేయడమే కాకుండా తనమీద బురద చల్లే వాళ్ళు అయినప్పటికీ తన లక్ష్యం కోసం ఒక పాత చీరను తన వెంబడి పెట్టుకుని పోయి చదువు నేర్పారు ఈ రకంగా దేశంలో మొట్టమొదట తను చదువు నేర్చుకుని మహిళలకు చదువు నేర్పిన గొప్ప ఉపాధ్యాయురాలిగా మన దేశానికి మహిళా లోకానికి సేవలందించారు ఇది గుర్తించి మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర పండుగ ప్రకటిస్తూ ప్రతి ఏటా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జలపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ఈ సమాజంలో ఉన్నటువంటి అసమానతలను వ్యతిరేకంగా మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని కోరారు ఈ మధ్యకాలంలో మహిళలపై జరుగుతున్న దాడులు చాలా భయంకరంగా ఉన్నాయని ప్రభుత్వాలు స్పందించి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని లక్ష్మీ ప్రారంభించారు మహిళలందరూ ఈ సంఘంలో చేరి మహిళల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేయాలని ప్రతి మహిళకు 2500 ఇస్తానని చెప్పారని తక్షణమే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ లక్ష్మి. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా).తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు.నిర్మల భాగ్య ధను సరిత విజయలక్ష్మి సబితా రజిత కవిత బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు..

# సావిత్రిబాయి పులే జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

వరంగల్, అక్షిత బ్యూరో:

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి, అట్టడుగు వర్గాల పక్షపాతిగా నిలిచిన రేవంత్ ఆశయాలు అనిర్వచనీయమని పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు.శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి 194జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సంగని మల్లేశ్వర్ హాజరై ముందుగా పూలమాలవేసి, జ్ఞాన జ్యోతి కి పుష్పాంజలి ఘటించి మాట్లాడుతూ విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు,బహుజన చైతన్య స్ఫూర్తి ,చదువుల తల్లి సావిత్రిబాయి పుట్టిన రోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అని సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం మాట్లాడుతూ వేల సంవత్సరాల వెతల్తో ,వేదనల్తో తెల్లారుతోన్న గరీబు బతుకులు వెనకబడడానికి విద్య లేక పోవడమే కారణమని నాడు మహాత్మా జ్యోతిరావు పూలే తన సతీమణి సావిత్రిబాయి



పూలేను మొట్ట మొదటి మహిళా టీచర్ గా తీర్చిదిద్ది,పాఠశాలలు ప్రారంభించి బడుగు,బలహీన వర్గాల జీవితాల్లో విద్యా వెలుగులు నింపినారని, అదే స్ఫూర్తితో నేడు దశాబ్ద కాలంగా కమ్ముకున్న దట్టమైన చీకట్లని పటాపంచాలు చేస్తూ సీఎం,రేవంత్ జ్ఞాన వెలుగులు మోసుకొచ్చిన సావిత్రిబాయి పూలే పుట్టినరోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించడం,నిజంగా రేవంత్ ఎండకాసే మధ్యాహ్నం లాంటి వాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, రాష్ట్ర పాస్ నాయకులు ఆచార్య సురేష్ లాల్, ఆచార్య వెంకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డోకూరి ప్రభాకర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీపీ సిఎల్



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి సోదరుడు డోకూరి నరేందర్ రెడ్డి ఇటీవల చనిపోవడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి నివాసంలో ప్రభాకర్ రెడ్డిని పరామర్శించారు అయన వెంట బోసు వెంకటయ్య, లింగంగౌడ్, రామన్ గౌడ్ పాల్గొన్నారు

# సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండలంలోని మైలారం గ్రామంలో గౌడ సంఘము సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి శుక్రవారం విగ్రహాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన గొప్ప సామాజిక బహుజన చక్రవర్తి, బహుజన వీరుడు, విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, కొడితే గోల్కొండనే కొట్టాలని, 17వ శతాబ్దంలోని దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయిపాపన్న, ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు అని అన్నారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, బైరు యాకన్న, మైలారం గౌడ సంఘము అధ్యక్షులు కోలా కొమురయ్య,ఉప సర్పంచ్ జలగం శ్రీను, కార్యదర్శి కోలా అనిల్, గౌడ సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీల సమస్యల పై ముఖ్యమంత్రి ని కలిసిన రాష్ట్ర కమిటీ సభ్యులు...

**మెప్మా ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేత..**

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**



మెప్మా ఆర్పి ల సమస్యల పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసం జూబ్లీహిల్స్ లో.శుక్రవారం మెప్మా అర్పిల రాష్ట్ర కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా.ముఖ్యమంత్రి ని కలిసి. ముందుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అర్పిల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఆర్పీల సమస్యల పై వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే మీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలిపినట్లు అన్నార ని రాష్ట్ర కమిటీ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో. రాష్ట్ర కమిటీ సభ్యులు అధ్యక్షురాలు మానుకోట సునీత ఉపాధ్యక్షురాలు స్వర్ణలత రాష్ట్ర సహాయ కార్యదర్శి మంగాదేవి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెగావత్ శాంత మేడ్చల్ జిల్లా కోశాధికారి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

# క్షణికావేశంలో క్రిమిసంహారక మందు తాగిన మహిళ

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

గురువన్న పేట గ్రామానికి చెందిన దాసరపు బాలయ్య మరియు దాసరపు గంగమణిలకు ఇద్దరు కుమారులు తేదీ 24 12 2024 నాడు వారి చిన్న కుమారుడు దసరపు వివాన్ అల్లరి చేస్తుండగ తల్లి గంగమణి మందలించినందుకు పెద్ద కుమారుడు దాసారపు వంశీ తమ్ముడుని ఎందుకు కొడుతున్నావని తల్లిని అడిగాడు.దాసారపు గంగమణి తో పెద్ద కుమారుడు గొడవ పెట్టుకొనగ దాసరపుగంగమణి క్షణి కావేశంలో తనఇంట్లోవరిపొలం కోసం ఉంచుకున్నటువంటి క్రిమిసంహారకమందు తాగగా వెంటనే దాసరపు గంగామణి ని గజ్వేల్ గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించరు అక్కడ డ్యూటీ డాక్టర్లు పరీక్షించి ఆమెను ఆర్ వి ఎం హాస్పిటల్ కు మెరుగైన చికిత్స గురించి రెఫర్ చేయగ అక్కడ చికిత్స పొందుతూ తేదీ 03.01. 2025 రోజున ఉదయం దాసరపు గంగమణి మృతి చెందినది. మృతురాలి భర్త దాసారపు బాలయ్య ఫిర్యాదుచేశారు. ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించినట్లు కొమురవెల్లి ఎస్ఐ రాజు తెలిపారు.




# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమానత్వ సాధన కోసం పోరాటాలు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో వివక్ష లేని సమాజం కోసం పోరాడదామని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు.శుక్రవారం సావిత్రి బాయి పూలే 194 వ జయంతిని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.సావిత్రిబాయి పూలే 1831లో మహారాష్ట్రలోని సతరా జిల్లా లోని నయాగ్రామ్ అనే గ్రామంలో సావిత్రిబాయి పూలే జన్మించారని అన్నారు..చిన్న వయసులోనే బాలిక విద్య ప్రాముఖ్యతను గ్రహించి 1852 లోనే మహిళా మండలిని స్థాపించి బాలికలకు ఉచిత విద్యను అందించారని అన్నారు అడుగడుగునా వివక్ష అణచివేత సనాతవాదుల దాడులను ఎదుర్కొని 1873లో సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి వితంతువులకు పునర్వివాహాన్ని జరిపి, ఆనాడే సమ సమాజానికి పునాదులు వేసిందని అన్నారు ఉత్తర భారత దేశంలో కలరా ప్లేగు వ్యాధిలు విజృంభించినపుడు ప్రజలకు సేవలు చేశారని అన్నారు బాలికలు వితంతువుల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారని అందుకోసం నాటి సనాతన సాంప్రదాయ వాదులను ఎదిరించి ధైర్యంగా నిలబడ్డారని కొనియాడారు తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే మరణించినప్పటికీ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ బాలికలు మహిళలు అనాధల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు సావిత్రి బాయి స్ఫూర్తితో బాలిక విద్య కోసం పోరాటాలు చేయాలని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను అంగడి సరుకుగా మార్చాయని అట్టడుగు ప్రజలందరికీ విద్య అందే వరకు పోరాడాలని కొనసాగిస్తామని ఆధునిక కాలంలో కూడా లింగ వివక్ష ఇంకా కొనసాగుతున్నదని ఈ వివక్షకు వ్యతిరేకంగా సామాజిక పోరాటాల ద్వారా వివక్ష లేని సమాజం కోసం పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భగత్, ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్, శ్రీకాంత్, కర్ణాకర్, శ్రీనివాస్, భూపతి, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దామెర పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

అణగారిన వర్గాల కోసం మహిళ అక్షరాస్యతకై తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నాంపల్లి మండల పరిధిలోని దామెర గ్రామంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే సేవా కార్యక్రమాలను స్మరించుకుంటూ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విజేతలకు యూత్ నాయకులు మండల యాదగిరి తల్లోజు ప్రవీణ్ చారి ఆర్థిక సహకారంతో బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య,రమణ, ఇమామ్, జ్యోతి, శ్రీహరి, మహేష్, ఉజ్వల,శ్రవణ్, శిరీష, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ గా కురుమలకే కేటాయించాలి

**చేర్యాల జనవరి 3 అక్షిత ప్రతినిధి:**




కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవిని కురుమ కులస్తులకే కేటాయించాలని, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు ఒగ్గురాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కురుమ కులస్తుల ఆరాధ్య దైవం మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్, డైరెక్టర్ పదవులు కురుమలకే ఇవ్వాల్సింది పోయి, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి జనాభా ప్రాతిపదికన తక్కువ జనాభా గలిగిన ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి కట్టబెడుతూ కురుమల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు కురుమలకు ఇచ్చి న్యాయం చేసిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కురుమలకు చైర్మన్ పదవితో పాటు డైరెక్టర్ లను నియమించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో కురుమలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోస్టర్ ప్లాన్ ప్రకారం అన్ని ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో వైద్యులు సమాయానుగుణంగా అందుబాటులో ఉండాలని, వైద్య సేవల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని, వైద్యులు, సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని నిత్యం పర్యవేక్షించాలని, సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్దేశిత లక్ష్యాల వారీగా సాధారణ ప్రసవాల సంఖ్యను మరింతగా పెంచాలని, సాధారణ ప్రసవాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వైద్యాధికారులు పనితీరును మెరుగుపరచాలని సూచించారు.సబ్ సెంటర్ సిబ్బంది, వైద్యులతో ప్రతి పదిహేను రోజులకోసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, ఎన్సీడీ కేసుల్లో స్క్రీనింగ్ పూర్తిచేసి, జనవరి 25 లోగా తుది నివేదికను సమర్పించాలని, ఎన్టీఈపీ కేసుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ప్రగతి సాధించాలని, ప్రత్యేక అధికారిని పీఓగా నియమించాలని ఆదేశించారు.ఆర్బీఎస్కేల ద్వారా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, ఆర్థోపెడిక్, పిడియాట్రీషియన్ కేసులపై మొదటి ప్రాధాన్యతగా శ్రద్ధ వహించాలని, రక్త నమూనా పరీక్షలను ఎక్కువగా పెంచాలని, ఔషధాల నిల్వలు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, సూపరింటెండెంట్ లు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రామింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమనకు గురవుతున్న నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని అధికారులకు వినతులు





**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలో ని నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ శుక్రవారం సిపిఎం నాయకులు సంబంధిత అధికారులకు వినతిపత్రాలుఅందజేశారు. ఈ సందర్భంగా రామన్నపేట మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ మాట్లాడుతూ రామన్నపేట మెయిన్ రోడ్ కు ఉన్న ప్రభుత్వ స్థలంలో గతంలో నేతాజీ క్లబ్ నిర్వహించారు. ఆతర్వాత 1994లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నిర్వహించారు. నేడు ఇట్టి స్థలం నిరుపయోగంగా మారింది. ఇట్టి విలువైన స్థలంను కొంత మంది అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. కావున వెంటనే ఇట్టి స్థలానికి పెన్సింగ్ ఏర్పాటు చేయాలని మరియు ప్రజలకు ఉపయోగపడే విధంగా షాపింగ్ కంప్లెక్ నిర్మాణం చేయాలనీ వారు ఎం ఆర్ ఓ, ఎంపిడిఓ, గ్రామపంచాయతీ కార్యాలయాలకు వినతిపత్రం అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గాదె నరేందర్, అమూద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, బొల్లా వెంకన్న, అప్పం సంతోష్, కుందూరు వెంకటేశ్వర్లు, నకిరేకంటి సురేష్, తరిగొప్పుల వెంకటరెడ్డి, వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలను దిక్కరించి ఆడపిల్లలకు చదువు నేర్పిన పోరాట యోధురాలు సావిత్రిబాయి పూలే

## ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటి సభ్యురాలు మమత

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులకు సన్మానం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



అసమానతలను ధిక్కరించి ఆడపిల్లలకు చదువు నేర్పిన పోరాట దివిటి సావిత్రిబాయి పూలే అని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా మహిళా అధ్యాపకులకు సన్మానకార్యక్రమం నిర్వహించారు. మండల కార్యదర్శి పుట్టల ఉదయ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటిగా అనగారిన వర్గం ఆడపిల్లలకు చదువు నేర్పించి చైతన్యం తీసుకొచ్చి వెలుగులు నింపిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. తన మీద ఆధిపత్య వర్గాలు దాడి చేస్తున్న, చంపడానికి ప్రయత్నం చేసిన చదువు చెప్పడం మానలేదు అన్నారు. నేటి తరం ఆడపిల్లలు సావిత్రిబాయి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని అన్నారు. మహిళా సాధికారత కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలేను నేటి ఆడపిల్లలు గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలన్నారు.ప్రస్తుత సమాజంలో సామాజిక అంశాలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం విద్యార్థులు పాటుపడడమే వారికి మనమిచ్చే ఘన నివాళి అన్నారు. సమాన విద్యా అవకాశాలు అందరికీ కల్పించాలని ఎస్ఎఫ్ఐ చేసే పోరాటాల్లో అందరూ భాగస్వామ్యులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బుంగ సంజీవ,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కళాశాల మహిళా అధ్యాపకులు నిర్మల,కరుణ,కవిత,నాగమణి, రాజేశ్వరి, ఉమారాణి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,మండల నాయకులు భూక్య సంతోష్ ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి గంటేపాక శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్,గట్టు నరేష్ గొరిగె ధనలక్ష్మి,



# విధులకు హాజరుకాని ఎంపీడీవో కార్యాలయ అధికారులు

## పడి గాపులు కాస్తున్న ప్రజలు



**నల్గొండ అక్షిత బ్యూరో**

నల్గొండ జిల్లా కేతపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు రావలసిన అధికారులు మధ్యాహ్నం ఒంటి గంట అవుతున్న కూడా విధులకు హాజరు కాకపోవడంతో ప్రజలంతా తాము పనులను మానుకొని యంపీ డి ఓ కార్యాలయానికి వస్తే అధికారులు ఎవరు లేకపోవడంతో వెనుదిరిగి వెల్లవలిసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికయినా పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

## ఎమ్మెల్యే వేముల వీరేశం



**నల్గొండ అక్షిత బ్యూరో**

నకరేకల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి రోజున వారి చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళా దినోత్సవం గా ప్రకటించడం చాలా సంతోషకరమన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ లింగాల వెంకన్న గాజుల సుకన్య పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# పిడి యాక్ట్... జైలుకు తరలింపు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) బియ్యం అక్రమ కొనుగోలు, రవాణా, విక్రయాలు జోరుగా చేస్తూ ప్రభుత్వ ఖజానాను, ప్రతిష్టను దెబ్బ తీస్తున్న మందపాటి నరసింహరావును ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) యాక్టు కింద శుక్రవారం అరెస్టు చేసి చంచల్ గూడ జైలుకు పంపామని మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు శుక్రవారం రాత్రి జారీ చేసిన ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా దాచేపల్లి గ్రామానికి చెందిన నరసింహరావు గత 2015 నుండి పిడిఎస్ అక్రమ రవాణా కేసుల్లో అనేక సార్లు మిర్యాలగూడ టూ టౌన్, వాడపల్లి పోలీస్ స్టేషన్ లలో అరెస్టు అయ్యాడన్నారు. తన అనుచర బృందం అక్రమ రవాణా చేసేవాడన్నారు. గత నవంబర్ 17న అరెస్టు అయి 19 రోజుల పాటు జైల్లో ఉండి ఇటీవలే బెయిల్ పై బయటకు వచ్చి యధావిధిగా అక్రమ రవాణా చేస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నరసింహారావును అరెస్టు చేసినట్టు డిఎస్పి తెలిపారు. అరెస్టు పత్రాన్ని రూరల్ సీఐ కె. వీరబాబు, ఎస్ఐలు చల్లా వెంకటేశ్వర్లు అందజేసి చంచల్ గూడ జైలుకు తరలించారు.






# జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి అండగా ఉంటా

## మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి.

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ది జర్నలిస్ట్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ జూబ్లీహిల్స్ నూతన కార్యవర్గం శుక్రవారం మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి తో భేటీ అయింది. అనంతరం జరిగిన సమావేశంలో సొసైటీ కి జరిగిన ఎన్నికలు, ఫలితాలపై ఆయన వివరాలు తెలుసుకున్నారు. గతంలో హౌసింగ్ సొసైటీ కి రెండు పర్యాయాలు కార్యదర్శిగా పనిచేసిన కె. శ్రీనివాసరెడ్డి తన అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. సొసైటీ కార్యవర్గానికి పలు సూచనలు, సలహాలను అందించారు. కాలనీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నూతన కార్యవర్గ సభ్యులకు, సోసైటీ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ది జర్నలిస్ట్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బ్రహ్మండభేరి గోపరాజు, కార్యదర్శి మిక్కిలినేని రవీంద్ర బాబు,ట్రెజరర్ భీమగాని మహేశ్వర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు డి.కమలాకరాచార్య పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండలం మర్రికుంట గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం

## ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం మర్రికుంట గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం రోజు జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై గడ్డిపల్లి వైపు నుంచి గరిడేపల్లి వైపుకు వస్తుండగా మర్రికుంట వంతెన దాటిన అనంతరం ఉన్న మూలమడత వద్ద అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొంది. బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం వీరు చిలుకూరు మండలం కొండాపురం గ్రామానికి చెందినవారుగా సమాచారం

# గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

హుజూర్ నగర్ టౌన్ హాల్ లో పట్టణం బీసీ సంఘం కాంగ్రెస్ అధ్యక్షులు పుప్పాల రవికుమార్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ దక్షిణ మధ్య రైల్వే బోర్డు నెంబర్ ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు,పట్టణ ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం హుజుర్ నగర్ స్థానిక గురుకులాల మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ రెహనా బేగం మరియు వారి స్కూల్ అధ్యాపక సిబ్బందికి సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా పట్టణ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి,పాశం కోటమ్మ,జక్కుల సుజాత,కమిటీ వారు శాలువాలు కప్పి గౌరవప్రదంగా సన్మానించడం జరిగింది

# పోలీస్ స్టేషన్ ఎదుట యువకుడి ఆత్మహత్యాయత్నం

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎదుట ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే రైతు వేదికలో దొంగతనానికి పాల్పడ్డానన్న ఆరోపణలతో తనను పోలీసులు వేధిస్తున్నారని ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద నివాసం ఉంటున్న ఊదరి గోపి అనే యువకుడు గన్నేరు కాయల రసం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన పోలీసులు అతనిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. చెయ్యని నేరానికి తనను వేధింపులకు గురిచేస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నారు.

## హుజూర్ నగర్ ఎస్. ఐ వివరణ

మండల ఏవో స్వర్ణ ఫిర్యాదు మేరకు రైతు వేదిక చోరీ ఘటనలో స్వీపర్ గా విధులు నిర్వహిస్తున్న ఊదరి పార్వతమ్మ ఆమె కుమారుడు ఊదర గోపి మరియు రైతు వేదిక ఏఈఓ ప్రణయ్ లను విచారించగా పోలీస్ విచారణకు భయపడి ఊదరి గోపి అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఎస్.ఐ ముత్తయ్య తెలిపారు




# పాస్‌పోర్ట్ పోయినది

## ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా!

షేక్ లాల్ సయ్యద్ S/o జాన్ సాహెబ్ అను నేను బైక్ మీద కొణిజర్ల నుండి ఖమ్మం వెళ్తున్న సందర్భంలో నా యొక్క పాస్ పోర్ట్ ఎక్కడో పడిపోయినది. పాస్ పోర్ట్ నెంబర్. L 888889 జారీ చేసిన తేదీ 17-07-1992.
కావున దయచేసి ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు ఇవ్వ వలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు

Shaik Lal Syed
C/o Jan Saheb
Villa No.137/A, Indr Prastha,
Road No.5,
Indo Qatar Projects,
Lingagudem Post,
Konijerla Mandal, Khammam
Dt, Telangana state
Pin Code 507305
Contact No. 9491964477



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073